APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 04- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 11 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సింగరేణిలో కారుణ్య వారసులపై కరుణ..

2లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్!



- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- దమ్మున్న నేత ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు
- కాంగ్రెస్ నేతలు వారి మీదికి దృష్టికి రాకుండా డైవర్షన్ గేమ్!
- కాళేశ్వరం,ఫార్ములా రేస్,విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం
- మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు.
- చీకటిలో వెలుగు విలువ, గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది.
- ఏ ఎన్నికలొచ్చినా,ఎగరాల్సింది ఎగిరేది గులాబీ జెండానే!

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్‌రావుతోపాటు 300మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ

మిగతా 2వ పేజీలో..

## బిఆర్ఎస్‌పై కుట్రలు



- రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్‌రావు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

### రెండు దశాబ్దాలు పార్టీ కోసం పని చేశా!

- ఇదా నాకు దక్కిన గౌరవం.. మీడియా ముందు కవిత ఆవేదన
- పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

- హరీష్ రావు బబుల్ షూటర్
- సమస్య సృష్టించి తర్వాత సాల్వ్ చేసినట్లు బిల్డప్
- సంతోష్‌కు ధనదాహం ఎక్కువే
- పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో కలిసి వెంచర్లు నిర్వహణ



హైదరాబాద్- నీలగిరివార్త :

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్ లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

- ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్

కరీంనగర్- నీలగిరివార్త :

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని స్పష్టం చేశారు.

## ఇదీ గేమ్‌చేంజ్!

- సీబీఐ విచారణ చేపట్టేనా?
- ఇది కాంగ్రెస్ ఎత్తుగడేనా?
- కాళేశ్వరంలో నీళ్లకు బదులు రాజకీయాలు, కేసుల పరుగు
- కేసులో కేసీఆర్ పేరుపై ఇప్పటికే ఆందోళనలు?
- అరెస్ట్ కు ప్రయత్నిస్తే కాంగ్రెస్‌కు నష్టం?
- సీబీఐ విచారణతో బీజేపీ కోర్టులోకి బంతి!
- సీబీఐ పరిధిలో వేల సంఖ్య లో అవినీతి కేసుల పెండింగ్?
- ఈ కేసు కూడా ఏళ్లు పట్టే అవకాశం?
- మళ్లీ ఎన్నికల వరకూ ఏమీ తేలదనే అభిప్రాయం?
- ఎన్నికల ముందు కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందనే యోచన
- దటీజ్ రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడ?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు దీని నుంచి నీళ్ళు పారడం లేదు. రాజకీయాలు, కేసులు పారుతున్న నేపథ్యం.దీంతోనే కేసీఆర్ గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న విశయం తెలిసిందే! తెలంగాణ కాంగ్రెస్ మాత్రం ఒక విషయంలో రాజకీయ చతరతను చాటింది. వ్యూహాత్మకంగా ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించడం రెండు పార్టీలను ఇరకాటంలోకి

మిగతా 2వ పేజీలో..



### సీబీఐ చేతికి మరో కేసు?

- తెలంగాణ సర్కార్ తాజా సంచలన నిర్ణయం.
- ఫోన్ ట్యాపింగ్ కేసును అప్పగించే యోచన

2లో..

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

- కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు.



## కెసిఆర్ వదిలిన బాణం కవిత

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్- నీలగిరివార్త : కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు.



## 6న హైదరాబాద్‌కు అమిత్ షా

గణేష్ నిమజ్జనోత్సవానికి హాజరు

హైదరాబాద్,నీలగిరివార్త:

హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై చర్చిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారు.

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

- కాంగ్రెస్ అంటేనే పేదల పక్షం
- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులిచ్చాం
- పేదలకి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము.. మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయం మాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం- నీలగిరివార్త :

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు.రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి

మిగతా 2వ పేజీలో..

## సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

- స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు
- ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు



అమరావతి- నీలగిరివార్త :

స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలని,

మిగతా 2వ పేజీలో..

# కేసీఆర్‌ని అడ్డుకునేందుకు జాతీయ స్థాయిలో కుట్ర

**జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తోంది. బీఆర్ఎస్‌లో నెలకున్న తాజా సంక్షోభంపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ని అడ్డుకునేందుకు జాతీయస్థాయిలో కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కేసీఆర్ వెనుక జరుగుతున్న కుట్ర కేవలం రేవంత్ పనికాదు. ఈ కుట్ర వెనుక చంద్రబాబు, మోదీ ఉన్నారన్నారు. కేసీఆర్ ఈసారి లేస్తే తెలంగాణతో ఆగరనే భయం మోదీకి ఉందన్నారు. కేసీఆర్‌ని మానసికంగా దెబ్బకొట్టాలనే చిల్లర ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వీళ్లందరినీ తిప్పికొట్టగలిగే శక్తిసామర్థ్యాలు కేసీఆర్‌కి ఉన్నాయన్నారు. ఈ దేశానికి సేవలందించే శక్తి కేసీఆర్‌కి ఉందన్నారు.

**బీఆర్ఎస్ ఆరోపణలపై ఏపీ బీజేపీచీఫ్ మాధవ్ రియాక్షన్!**

కేసీఆర్‌పై రేవంత్ చేస్తున్న కుట్రలో మోదీ, బాబు ఉన్నారని బీఆర్ఎస్ చేస్తున్న కామెంట్లపై స్పందించారు ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్. బీఆర్ఎస్ ఒక దగాకోరు పార్టీ అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ సెంటిమెంట్‌ని బీఆర్ఎస్ దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పంపకాల్లో తేడాలే ఆ పార్టీలో జరుగుతున్న కవిత ఎపిసోడ్‌కి కారణం అన్నారు. అవినీతిమయమైన పార్టీలో ఈ ఎపిసోడ్ ఓ పరాకాష్టగా పేర్కొన్నారు.

# మధురమైన యాస భాష మధుప్రియ

**సిఎండి ఎన్.బలరామ్**



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** ప్రముఖ ప్రఖ్యాత గాయని మధుప్రియ బుధవారం మర్యాదపూర్వకంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్‌ను హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా కలిశారు. ఈ సందర్భంగా బలరామ్ మధుప్రియను శాలువాతో సత్కరించి మధురమైన యాస భాష మధుప్రియ అని బాల్యం నుంచే పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్న తీరు గుర్తుచేశారు.

# ఇదీ గేమ్‌చేంజ్!

మొదటిపేజీ తరువాయి..

నెట్టడమేనంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు మాత్రమే సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను అప్పగించారన్నది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని శాసనసభ నిర్ణయించినా ముందుగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కూడా సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయి శాసనసభలో చర్చ పెట్టి తీర్మానం చేశారు. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేసీఆర్‌ను అరెస్ట్ చేయడానికి సిద్ధమయితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం జరుగుతుంది. బీఆర్ఎస్ కు సానుభూతి పెరుగుతుంది. అదేసమయంలో బీజేపీ కోర్టులోకి బంతి నెట్టాలని కూడా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. సీబీఐ విచారణ అంటే అది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటుంది. సీబీఐ అంటే కేంద్రం చెప్పినట్లే నడుస్తుందని, దాని జేబు సంస్థ అని కూడా చాలా మంది నమ్ముతారు. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్రం కోర్టులోకి నెట్టేశారు. సీబీఐ విచారణ అంటే సుదీర్ఘకాలం సాగుతుంది. ఈ విషయం అనేక కేసుల్లో వెల్లడియింది. ఈ కేసులో సీబీఐ విచారణలో ఆలస్యం జరిగితే అది బీజేపీ పై కూడా విమర్శలు చేయడానికి ఉపయోగపడుతుంది. అందుకోసమే తన చేతికి మట్టి అంటకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్!

మొదటిపేజీ తరువాయి..

పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు–దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని పేర్కొన్నారు.

# సింగరేణిలో కారుణ్య వారసులపై కరుణ..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్–3 పోస్టులను ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51 వ నిర్మాణాత్మక సమావేశంలో సీ.ఎండీ ఎన్.బలరామ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ వేదికగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. త్వరలో గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో సింగరేణి యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్న అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి అని తెలిపారు. గతంలో ఈ విద్యార్హత కలిగిన అర్హులు జనరల్ అసిస్టెంట్ లుగా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది అని, 2009లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా (మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారని పేర్కొన్నారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ –3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించారు. మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ చదువు ఉన్న వారసులు లేని పక్షంలో డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కోసం పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసిందని ఈ బృందం సభ్యులు ఈ అంశం పై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు. దీని పై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టుకు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారని తెలిపారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# కాలగర్భంలో కలిసి పోతున్న పార్టీ బీఆర్ఎస్

- మహబూబ్‌నగర్ జిల్లా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- మీ పంచాయితీ లోకి దయచేసి మమ్మల్ని లాగకండి
- పాలమూరులో జలాలు పక్కనుంచే వెళ్తున్నా తాగు,సాగునీటికి కటకట
- రాష్ట్రానికి ఏమొచ్చినా మొదటి ముద్ద పాలమూరు జిల్లాకే!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



కాలగర్భంలో కలిసి పోతున్న పార్టీ బీఆర్ఎస్ అని, విపరీతమైన అవినీతి సొమ్ము వచ్చాక పంపకాల్లో తేడా వచ్చి ఒకర్నొకరు సహించుకోలేక పోతున్న పరిస్థితిలో ఉన్నారని మీ పంచాయితీ లోకి మమ్మల్ని లాగొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ఆయన ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ హరీశ్ రావు,సంతోష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడని కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తానెందుకు ఉంటాను? తనకు అంత సమయంలేదన్నారు. మీరు చేసిన పాపం ఊరికే పోదని అనుభవించక తప్పదన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణా జలాలు పక్కనుంచేవెళ్తున్నా తాగు,సాగునీటి కోసం జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు పంచడానికి ప్రభుత్వంవద్దభూములు లేవని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కొంత నిధుల కొరత ఉందని అన్నారు. అయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రానికి ఏది వచ్చినా మొదటి ముద్ద పాలమూరు జిల్లాకే నని సీఎం చెప్పారు. జిల్లాల్లో విద్య కోసం అవసరమైన వసతులు కల్పించేందుకు నిధులు అందించడం లో మనకు దరిద్రం లేదన్నారు. ఇటీవల పాలమూరు జిల్లా ప్రాజెక్టు లకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ ప్రాజెక్టు ను తొక్కిపెట్టి మా ప్రాంతానికి అన్యాయం చేశారు. తామొచ్చాక రూ. 4000 కోట్ల తో టెండర్లు పిలిచి ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని ముందుకు వెళ్లాలని చూస్తుంటే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు ప్రజలకు వివరించాలని మీడియాకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 14 నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఏ నియోజకవర్గంలో ఏటీసీలు లేవో వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు.

# సీబీఐ చేతికి మరో కేసు?




- తెలంగాణ సర్కార్ తాజా సంచలన నిర్ణయం.
- ఫోన్ ట్యాపింగ్ కేసును అప్పగించే యోచన
- ఇప్పటికే సీబీఐ విచారణలో రెండు కేసులు
- కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిటైర్డు ప్రభాకర్‌రావు నియామకం
- కేవలం ఏడు రోజుల వరకు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా!
- గడువు ముగిస్తే మళ్లీ రివ్యూ కమిటీ అనుమతి తప్పనిసరి!
- ప్రభాకర్ రావు బృందం విరుద్ధంగా వ్యవహరించినట్లు ఆరోపణలు?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ సర్కార్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే తెలంగాణలో రెండు కేసులను సీబీఐ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కేసుకు సంబంధించి సీబీఐ విచారణకు ప్రభుత్వం సిఫారసు చేసిన విషయం తెలిసిందే! గతంలో మంథనిలో న్యాయవాద దంపతులను హత్య చేసిన ఘటనకు సంబంధించిన కేసు కూడా సీబీఐతో విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఈ రెండు కేసులపై ప్రస్తుతం సీబీఐ విచారణ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సీబీఐకి అప్పగించే యోచన లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ మేరకు సిట్ దర్యాప్తును పరిశీలించడంతో పాటు సాధ్యాసాధ్యాలపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్ పేరుతో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు నేతృత్వంలో మాజీ అడిషనల్ ఎస్పీ ప్రణీత్‌రావు బృందం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడింది. దేశ భద్రతకు భంగం కలిగించే విధంగా ట్రాయ్‌కు తప్పుడు సమాచారం అందించారు. పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖ రాజకీయ పార్టీల నేతల ఫోన్ నెంబర్లనుసైతం ట్యాపింగ్ చేయించినట్లు తేలింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్సనల్ అసిస్టెంట్, ఆఫీస్ బేరర్లు సహా ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లను ట్యాప్ చేశారు. వీరి మధ్య జరిగిన సంభాషణలు విన్నట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. ఈ మేరకు బండి సంజయ్ సహా రాష్ట్ర బీజేపీ కార్యాలయ బేరర్ల స్టేట్ మెంట్లను సిట్ రికార్డు చేసింది. పదవీ విరమణ పొందిన ఓఎస్డీ హోదాలో ఉన్న ప్రభాకర్‌రావును ఫోన్ లీగల్ ఇంటర్‌సెప్షన్ కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడం కూడా కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగానే జరిగినట్లు తెలిసింది. ఈ హోదాలో కేవలం ఏడు రోజుల వరకు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టేందుకు అవకాశం ఉంటుంది. గడువు ముగిస్తే మళ్లీ రివ్యూ కమిటీ అనుమతి తీసుకోవాలి. కానీ, ప్రభాకర్ రావు బృందం అందుకు విరుద్ధంగా వ్యవహరించి ఇష్టం వచ్చినట్లు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేవలం పదిహేను రోజుల్లోనే రాజకీయ ప్రముఖులతోపాటు సుమారు 618 ఫోన్ నెంబర్లు ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో ఎంత మంది ఫోన్లు ట్యాప్ చేశారనే వివరాలను రాబట్టాలంటే సీబీఐ దర్యాప్తు అవసరం అనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు మాజీ ఐపీఎస్ అధికారి కావడం, విచారణకు సహకరించకపోవడంతో సూత్రదారులను గుర్తించడంలో జాప్యం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించాలని సీబీఐకి లేఖ రాసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

# బిఆర్ఎస్‌పై కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు,వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. మా కుటుంబం బాగుండొద్దు. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు.

**పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా**

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు.

**సంతోష్‌కు ధనదాహం ఎక్కువే**

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దనదాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది అని పేర్కొన్నారు.

**రెండు దశాబ్దాలు పార్టీ కోసం పని చేశా..**

రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. బిడ్డను చంకన వేసుకుని వచ్చి తెలంగాణ కోసం కష్టపడడ్డానని అన్నారు.

**హరీష్ రావు బబుల్ షూటర్**

హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని అన్నారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ– ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు.

# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు–, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు–, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు–కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థ వంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 04.09.2025




## రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపరిహారం చెల్లించాలి

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 3**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగానికి యూరియా కేటాయింపులో కోత విధించడం యూరియా సరఫరాలో జాప్యం చేయడంపై ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు తీవ్రంగా విమర్శించారు తెలంగాణ రైతాంగానికి జూన్ జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసాలకు కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన యూరియా కేటాయింపులు తక్కువ చేయడమే కాకుండా యూరియాను సరైన సమయంలో సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వాన్ని ప్రదర్శించడం వలన రైతులు తీవ్ర పంట నష్టానికి గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా పత్తి మక్క వరి పంటలకు యూరియా వినియోగం ఎక్కువగా ఉండటం వలన సరైన సమయంలో పంటలకు యూరియా వేయకపోతే పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే అప్పులు తెచ్చి పంటలు వేసిన అన్నదాతలు పంటకు యూరియా వేయాల్సిన సమయంలో అందకపోవడం మూలంగా పంటకు పూర్తిగా నష్టం వాటిల్లుతుందని రైతాంగం మనోవేదన గురవుతున్నారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు యూరియా కారణంగా పంట నష్టం జరుగుతున్న రైతాంగాన్ని గుర్తించి ప్రభుత్వాలు వారికి నష్ట పరిహారం చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు దేశానికి వెన్నెముకైనా రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి రైతుల సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు




## నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సంతాజి నీ సన్మానించిన మాజీ వార్డు సభ్యుడు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 3**

ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చింతలపల్లి మాజీ ఎంపీటీసీ సుకినే సంతాజి ని ఘనంగా సన్మానించిన ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ చల్లూరి వేణు ఆధ్వర్యంలో సుకినే సంతాజి వారి నివాసంలో పూల బొకే అందజేసి శాలువతో సన్మానించడం జరిగింది ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్లూరి వేణు టి ఆర్ ఆర్ ఎస్ అధ్యక్షులు హింగే భాస్కర్ రిపోర్టర్ శ్రీ రామోజు సతీష్ చారి రిపోర్టర్ కందుకూరి రాజన్న స్వతంత్ర టీవీ రిపోర్టర్ వెంకటేష్ రిపోర్టర్ నల్లా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వేములవాడలో గురువారం జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగే వినాయక నిమజ్జనానికి పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వేములవాడ ఏఎస్పి శేషాద్రి ని రెడ్డి తెలిపారు సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు ప్రజలు శాంతియుత వాతావరణం లో నిమజ్జనం జరుపుకోవాలని మరియు పోలీసు వారికి సహకరించాలని మరియు నిమజ్జనం ఏర్పాట్లు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహించబడతాయని శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు



## బాధ్యతలు చేపట్టిన జిఎం ఎన్.రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో జనరల్ మేనేజర్ గా బుధవారం బాధ్యతలను చేపట్టారు ఎన్.రాధాకృష్ణ. ప్రముఖ అర్చకులు అనంతా చార్యులు పూజ కార్యక్రమాలతో అధికారులు ఎస్.ఓ.టు.జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఏరియాలో గని అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారులు స్థితిగతులను జిఎం రాధాక్రిష్ణకు వివరించారు. కేకే 2 ఉపరితల ప్రాజెక్ట్ ను సందర్శించి డంపర్స్ విభాగాన్ని పరిశీలించి, యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. బ్రేక్ డౌన్లను తగ్గించి పరికరాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అధికారులకు ఉద్యోగులకు సూచించారు. ఉపరితల గని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహా గణపతికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు దోషులకు మద్దతుగా బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేయడం సిగ్గుచేటు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 3**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు దోషులకు మద్దతుగా బి ఆర్ ఎస్ శ్రేణులు ధర్నా చేయడం సిగ్గుచేటు మీ అధినేత కూతురు కల్వకుంట్ల కవిత కన్నా కేవలం కార్యకర్త స్థాయిలో ఉన్న మీకే ఎక్కువ తెలుసు అనుకోవడం మూర?త్వం అని ఎల్కతుర్తి మండలంలో విలేకరుల సమావేశంలో ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి హుస్నాబాద్ అన్నారు తెలంగాణ సంపదనంతా ఆంధ్రావాళ్లు దోచుకెళు_న్నారని ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న మిగులు బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడీకి కంకణం కట్టుకొని కమిషన్ల కక్కుర్తి కోసం కాళేశ్వరం ప్రాజెక్టును అర్థం లేని ప్రదేశంలో నాణ్యతను తుంగలో తొక్కి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలిందనే నగ్నసత్యం కళ్ళ ముందు కనబడుతున్న కాళేశ్వరం పేరుతో సర్వం దోచుకున్న కెసిఆర్ కుటుంబ సభ్యులకు మద్దతుగా ధర్నాలు చేయటం సిగ్గుపడవలసిన విషయం తెలంగాణ నుండి వచ్చే సంపద ఆంధ్రకు తరలించకపోయి అక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని ఉద్యమ నాటకాలు ఆడిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన కుటుంబ సభ్యులంతా కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజల రక్తాన్ని దోచి విదేశాలలో ఆస్తులు కూడబెట్టడాన్ని ఈ బి ఆర్ ఎస్ నాయకులు సమర్థిస్తున్నారా కెసిఆర్ కడుపున పుట్టిన తన సొంత కూతురు కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో నిలువు దోపిడీ చేశారని చాటి చెబుతున్న విషయం బిఆర్ఎస్ నాయకులకు వినబడటం లేదా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లే వందల వేల కోట్లు తిన్నట్టు ఏసీబీ దాడుల్లో బయటపడిన విషయం బిఆర్ఎస్ నాయకులకు తెలియదా మరి ఇంజనీర్లే ప్రాజెక్టు సొమ్మును అంత తింటే మరి కెసిఆర్ కుటుంబం తిన్న సొమ్ము ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అసలు ఈ భారీ కుంభకోణాన్ని కల్వకుంట్ల కవిత గారే సహించలేక బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజానికి సూచిస్తుంటే ఇంకా ఈ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో కొనసాగడంలో కాళేశ్వరం కేసు సిబిఐ కి అప్పగించడం పై ధర్నాలు చేయడంలో అర్థం లేదు బి ఆర్ ఎస్ నాయకులు నిజమైన తెలంగాణ వాదులు అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం మింగిన సొమ్మంతా కక్కించడం కోసం ధర్నాలు చేయాలని సూచిస్తున్నాను కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి గురించి మీ అధినేత కూతురు కన్నా ఎక్కువ మీకే తెలుసనుకోవడం మూర?త్వం బిఆర్ఎస్



నాయకుల్లారా మొదట మీరు తెలంగాణ ప్రజలమనే విషయం గుర్తుంచుకోండి తెలంగాణను నిలువు దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని బొంద పెట్టండి ఇప్పటిదాకా తెలిసో తెలియకో ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి రాజకీయ పార్టీలో కొనసాగినందుకు కొంతైనా పాప విమోచనాన్ని పొందుతారని తెలియ జేస్తున్నాను అని అన్నారు

## జిల్లా పోలీస్ ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు అనంతరం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, జిల్లా పరిదిలో ప్రజలు పోలీస్ అధికారులు సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

ముఖ్యంగా జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ తెలిపారు అనంతరం పోలీస్ పోలీస్ కార్యాలయంలో గత ఏడూ రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో పోలీస్ అధికారులు సిబ్బంది పిల్లలు మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి మానేరు నదిలో నిమజ్జనం చేశారు.



## నేడు ముంపు ప్రాంతాల్లో పర్యటించనున్న ముఖ్యమంత్రి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని కౌండిన్య కాలనీ. జి ఆర్ కాలనీ. హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని రేపు ముఖ్యమంత్రి ఈ కాలనీలలో పర్యటిస్తారని ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా తెలుసుకొని వారిని ఆదుకొని వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు మరియు బ్రిడ్జుల నిర్మాణానికి తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించనున్నారు.



## కరీంనగర్‌లో బీజేపీ బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల సమ్మేళనం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 3**

కరీంనగర్ జిల్లాలో బీజేపీ బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యదర్శుల సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరేపు జరగబోయే స్థానిక ఎన్నికల సమరంలో వార్డు మెంబర్స్ నుండి జడ్పీటీసీ వరకు ప్రతి స్థానంలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసి కచ్చితంగా గెలవాలి పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేర్చుతూ పోరాటం కొనసాగించాలి అని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అధ్యక్షత వహించారు అనంతరం ఎల్కతుర్తి మండలం నుండి అన్ని గ్రామాల కార్యకర్తలు మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కరీంనగర్‌కు తరలివచ్చారు ఈ సందర్భంగా ముఖ్య పరిణామం చోటుచేసుకుంది దామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి చింతలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుడితాడి సంతాజి బీజేపీలో చేరారు వీరిరువురిని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు



## పాడేరు ఘాట్ లోని కోమలమ్మ పనుకు వద్ద ట్రాఫిక్ జామ్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

పాడేరు ఘాట్ రోడ్డు కోమలం పనుకు మలుపు వద్ద బుధవారం రెండు లారీలు రోడ్డుకి అడ్డంగా నిలిచిపోవడంతో పాడేరునుండి చోడవరం వైపు చోడవరం నుంచి పాడేరు వైపు వచ్చు వాహనాల రాకపోకల గంటల తరబడి స్తంభించి పోయింది దాంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్. అయింది. కొద్దిపాటి వ్యవధిలో ఆగడం వల్ల పెద్ద ప్రమాదమే తప్పింది. రెండు లారీలు పరస్పరం డీ కొని ఉంటే లోయలోకి వెళ్ళిపోయేది. పెద్ద నష్టమే చోటు చేసుకొనేది. కాగా ఘాట్ రోడ్డు మార్గాన హెవీ వెహికల్స్ రాకపోకలను నిషేధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సంయుక్త ఆదేశాలు జారీ చేసి ఉన్నప్పటికీ బేఖాతరు చేస్తూ రావడం వల్లే తరచుగా ఘాట్ రోడ్డు మార్గాన ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటా అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తూ ప్రయాణికుల జీవితాలతో అతలాడుకొంటున్నారని పలువురు అధికారుల తీరు పై మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి స్పందించి హెవీ వెహికల్స్ ను ఘాట్ రోడ్డు మార్గాన రాకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

# చైనా రక్షణ పాటవ ప్రదర్శన

## - పుతిన్ సహా ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరు

**బీజింగ్,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

చైనా మరోమారు తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. తియాన్మెన్ స్క్వేర్ వేదికగా ఏర్పాటు చేసిన సైనిక బలాన్ని ప్రపంచదేశాలు వీక్షించేలా చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ లాంటి వారు పాల్గొనడం విశేషం. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా-యుద్ధమా, చర్చలా-ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు-చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్మాత్మక తియానన్మేన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. దీనిని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. జిన్‌పింగ్‌తో పాటు- ఇందులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా నాయకుడు కిమ్‌జోంగ్ ఉన్ గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా.. లేదా..? అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ అన్నారు. ఈ తరుణంలో జిన్‌పింగ్ నుంచి స్పందన వచ్చింది. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమంలో చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ హాజరయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.

# కుమార్తెతో దర్శనమిచ్చిన కిమ్

## - ఆమె తదుపరి కొరియా నేత అంటూ ప్రచారం

**బీజింగ్,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

చైనా మిలిటరీ డే పరేడ్‌కు హాజరైన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్-జు-యే తో కనిపించారు. ఆయన వెంట తన 13 ఏళ్ల కుమార్తె కిమ్-జు-యే విదేశీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దీంతో కిమ్ తర్వాత పాలనా పగ్గాలు ఆమె అందుకోనున్నారనే వార్తలకు ఇది సంకేతమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఏర్పాటు-చేసిన ఆయుధ ప్రదర్శన, సైనిక కవాతులో కిమ్‌తో పాటు- ఆయన కుమార్తె పాల్గొంది. కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో మంగళవారం బీజింగ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. రైలు నుంచి దిగివస్తున్న సమయంలో ఆమె కిమ్ వెనక ఉన్నట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకువచ్చారు. అనంతరం 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని నగరం ప్యాంగ్యాంగ్‌లో ఐసీబీఎంలు, ఇతర ఆయుధాలను ప్రదర్శించిన సమయంలో కిమ్-జు-యే కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇలా పదేపదే కుమార్తెతో ప్రత్యక్షమవడం వెనక.. భవిష్యత్తులో పగ్గాలు తన వారసులకే దక్కుతాయన్న సంకేతాలను కిమ్ పంపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్-జు-యే మొదటిసారి కనిపించినప్పుడు ఆమె కిమ్ 'ప్రియమైన కుమార్తె'గా అక్కడి మీడియా అభివర్ణించింది. అనంతరం గౌరవనీయమైన కుమార్తె అంటూ ప్రస్తావించింది. ఈ విశేషణాన్ని అత్యంత గౌరవనీయులకు మాత్రమే ఉపయోగిస్తారు. కిమ్ కూడా భవిష్యత్తు నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న తర్వాతే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్‌గా పిలిచారు. ఇవన్నీ ఆమె వారసురాలన్న వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఆమె వయస్సు 13 ఏళ్లే కావడంతో.. వారసత్వ పగ్గాలు అప్పగించడానికి చాలా సమయం ఉందని ఉత్తర కొరియా వ్యవహారాలను గమనించే కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ముగ్గురు పిల్లలు. తొలి సంతానం కుమారుడు. కిమ్ అనంతరం ఆయనకు రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్-జు-యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. కిమ్ కూడా వంశపారంపర్యంగానే అధికారానికి వచ్చారు. తండ్రి కిమ్ జోంగ్-2 2011లో మరణానంతరం పగ్గాలు చేపట్టారు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది

## పుకార్లను నమ్మకండి

## మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్

**న్యూయార్క్,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

# అవినీతిలో కవితకు భాగస్వామ్యం లేదంటే ఎలా

## ఆమె మాటలు నమ్మదగ్గవిగా లేవు: కాంగ్రెస్

**హైదరాబాద్,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

పదేళ్ల పాటు- బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని వ్యాఖ్యానించారు. కవిత రాజీనామాపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. కవిత నిజంగా అవినీతి విషయాల్లో ఆధారాలు ఇస్తే వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా లిక్కర్ మార్ట్ కేసు, ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రిపై ఎత్తేసిన కేసు వంటి అంశాలపై సరైన వివరాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై స్పై చేయాల్సిన అవసరం లేదన్నారు. స్పై చేయడం మాకు అలవాటు- కాదు.. ఫోన్ ట్యాప్‌లు మీరు చేశారు. మీరు మీలో మీరే గొడవ పడి బయటపడుతున్నారని అంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ఆయన కవిత ఇటీవలే అమెరికా నుండి తిరిగివచ్చిన తర్వాత హరీష్ రావు, సంతోష్‌పై ఆరోపణలు చేయడం, అంతకు ముందు కేటీ-ఆర్‌పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ లోపల విభేదాలను బహిర్గతం చేస్తోందని అన్నారు. ఇదిలావుంటే కవిత రాజీనామా చేయడాన్ని మహేష్ గౌడ్ స్వాగతించారు. నైతికతకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయడం శుభపరిణామమని అన్నారు. కవిత కేసీఆర్ వదిలిన బాణం మాత్రమే. ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి ఇవన్నీ చేస్తున్నారు. అయితే నైతికతతో తీసుకున్న ఈ నిర్ణయం సానుకూలమే అని వ్యాఖ్యానించారు. అంతేకాక, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ అనే పార్టీ రాజకీయ ముఖచిత్రంలో ఉండదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీలకు సకాలంలో రేషన్ పంపిణీ

## గుడ్లు, కిట్లు, పాలు నాణ్యంగా ఉండాల్సిందే

## జాయింట్ కలెక్టరు ఆదేశం

**ఏలూరు,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రాజెక్ట్ స్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్దిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, సకాలంలో డెలివరీ మరియు జవాబు దారీతనం ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపివోలను జాయింట్ కలెక్టరు ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం బాల సంజీవని కార్యక్రమాలపై జిల్లా స్థాయి ,ఐ.టి.డి.ఏ. స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ- సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ చాంబర్ లో నందు జాయింట్ కలెక్టర్ , ఎస్ఎన్పి కమిటీ- చైర్ పర్సన్ పి.దాత్రిరెడ్డి వారి అధ్యక్షతన జరిగింది. గుడ్లు, కిట్లు, పాల సరఫరా స్థితి,నాణ్యతనను సమీక్షించారు. ప్రతీ నెలా గుడ్లు, బాల సంజీవని కిట్లు- మరియు పాల మూడు గోడౌన్ లను పి.డి., మరియు సి.డి.పి.ఓ.లు సందర్శించి, సందర్శన రిమార్కులను గోడౌన్ నందు ఉంచిన రిజిష్టర్ నందు నమోదు చేయాలన్నారు. సరఫరా చేయబడిన కోడిగుడ్ల కలర్ స్టాంపింగ్ కలిగి ఉండాలని, సాంద్రత, తాజాదనం తెలుసుకొనుటకు కోడిగుడ్లను నీటిలో వేసి నాయిడ నిర్ధారించాలన్నారు. పాలు, బాలసంజీవని కిట్లు- ప్యాకింగ్, ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనల ప్రకారము ఉండాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేయబడిన కలర్ కోడ్ స్టాంపు లేని కోడి గుడ్లను అంగన్వాడి కార్యకర్తలు స్టాకు తీసుకునే క్రమంలో తిరస్కరించాలన్నారు. ఐ.టి.డి.ఎ. పివో చిన్న సైజు గుడ్లు సరఫరా అవుతున్నాయని జాయింట్ కలెక్టర్ వారి దృష్టికి తేగా ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ప్రతి గుడ్డు 50 గ్రా.లు. బరువు ఉండాలని , మరియు వేయింగ్ మిషన్ లు లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంటు- వారు సీల్ వేసిన మిషన్లు మాత్రమే కోడి గుడ్డు బరువు ప్రమాణాలను నిర్దేశిరచటానికి వాడాలని దిశ నిర్దేశాలు జారీ చేసారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు సి.డి.సి.ఓ.లు తప్పనిసరిగా ప్రతీ అంగన్వాడి సెంటర్ ను సందర్శించాలని, ఆహార పంపిణీ మార్గ దర్శకాలను, నాణ్యతా ప్రమాణాలను సందర్శన సమయంలో పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఐసీడీఎస్ పిడి పి.శారద, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డిఎస్ వో విల్సన్, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆదునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారం దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు.యువత సాంఘిక రంగాన్ని మంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు.భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్

**దోమ:**





పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్అన్నారు. బుధవారం దోమ మండల పరిధిలోని గొట్ల చెల్క తాండ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయనిఅన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కాలనీ వాసులకు కిట్లు అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో ఇటీవల వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. పట్టణంలోని జీఆర్ కాలనీ,కౌండిన్య, హౌసింగ్ బోర్డు కాలనీలు నీట మునిగాయి. బతుకమ్మ కుంట, రుక్మిణి కుంట, ఇతర లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీళ్లు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

దీంతో వరద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని భారత్ సేవాశ్రమ సంఘం సభ్యులకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు బుధవారం పట్టణంలోని వరద బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల విలువ చేసే కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్?లో చీర, లుంగీ, బిస్కెట్ ప్యాకెట్, బ్లాంకెట్, టీ షర్ట్ ఉంటాయని భారత్ సేవాశ్రమ సంఘం ప్రతినిధులు తెలిపారు. వరద బాధితులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే సూచన మేరకు బాలవికాస %-% అమెజాన్ సంస్థలు ముందుకు వచ్చాయి. కామారెడ్డి పట్టణంలోనీ ఆర్?బీ? నగర్ కాలనీలో గతవారం వచ్చిన వరదల సందర్భంగా పేదల కోసం ఒక్కో ఇంటికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. పట్టణంలోని బాధిత కుటుంబాలకు 6 లక్షల విలువ చేసే 400 కిట్లు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. జైన్ సమాజ్ %-% మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. పట్టణంలోనీ రుక్మిణి నగర్ కాలనీలో గతవారం వచ్చిన వరదల సందర్భంగా పేదల కోసం ఒక్కో ఇంటికి నెలకు సరిపడా నిత్యావసర సరుకుల రూ. 3లక్షల విలువ గల 200 కిట్లు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు.




# అమ్మకు ధైర్యం చెప్పిన అబ్దుల్ అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా తవక్కల్ విద్యా సంస్థల అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ ఫాతిమా అమ్మను పరామర్శించారు. అబ్దుల్ అజీజ్ అభిమాని అయిన ఖలీమ్ మాతృమూర్తి అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో బుధవారం అమ్మను కలిసి అమ్మకు ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమాలలో ఉద్యమకారుడిగా కోర్ట్ కేసులతో వెలుగులోకి వచ్చిన అబ్దుల్ అజీజ్ వెంటే ఉన్న సహచరులలో ఖలీమ్ ఒక్కరు. ఖలీమ్ మాతృమూర్తి ఫాతిమా ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని అమ్మ త్వరగా కోలుకుంటుందని అమ్మ ఎవ్వరికైనా అమ్మే కదా అన్నారు అబ్దుల్ అజీజ్.




# మల్లికార్జున కాలనీ గణేష్ మండపానికి పంగా కుటుంబం నుండి 15 కుర్చీలు

**నాగారం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 3**

నాగారం మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు మరియు పంగా శ్రీహరి వారి తండ్రి పంగా బిక్షపతి జ్ఞాపకార్థం మల్లికార్జున కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు, కాలనీలోని పార్క్‌లో గల గణేష్ మండపం కోసం 15 కుర్చీలు దానం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఈ ఉదార దానం పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చర్య సామాజిక సేవకు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. పంగా కుటుంబానికి గణేశుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము.



# నేడు కామారెడ్డి పట్టణంలో తాత్కాలికంగా డైవర్షన్ మార్గాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి పట్టణంలో రేపు (04.09.2025) ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వాహనాల రాకపోకలకు తాత్కాలిక డైవర్షన్ అమలు చేయబడును. ప్రజలు, వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా క్రింది ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించు కోవలసిందిగా కోరడమైనది.

**డైవర్షన్ పాయింట్లు:**

1. హైదరబాద్ నుండి పొందుర్తి మీదుగా కామారెడ్డి పట్టణంలోకి వచ్చే వాహనదారులు సిరిసిల్ల బైపాస్ రోడ్ ద్వారా పట్టణంలోకి ప్రవేశించవచ్చును. 2.సిరిసిల్ల రోడ్ నుండి నిజాంసాగర్ వైపుగా వెళ్ళే వాహనాలు రైల్వే స్టేషన్/ ఇందిరా చౌక్ - పాత బస్టాండు %-% పంచముఖి హనుమాన్ ఆలయం రైల్వే గేటు- అశోక్ నగర్ మార్గంగా వెళ్లవచ్చును. 3. కొత్త బస్టాండు నుండి ఎల్లారెడ్డి వైపు వెళ్లే వాహనాలు మున్సిపల్ ఎదురుగా ఉండు రోడ్ ద్వారా పాత సాయిబాబా ఆలయం %-% దేవునిపల్లి గ్రామపంచాయతీ %-% భగత్‌సింగ్ విగ్రహం మార్గం ద్వారా వెళ్లవచ్చును. 4.కొత్త బస్టాండు నుండి హైదరబాద్ వైపు వెళ్లే వాహనాలు నిజామాబాద్ వైపు వెళ్ళు దారిలో టెక్రియాల్ బైపాస్ రోడ్ మరియు %చీఎ%-44 మార్గంగా వెళ్లవచ్చును. ప్రజలకు విజ్ఞప్తి ఏమనగాడైవర్షన్ సమయంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఇచ్చే సూచనలు, సలహాలను పాటించి పోలీసు శాఖకు సహకరించగలరని వాహనదారులకు విజ్ఞప్తి.

# 8వ రోజు వైశ్య యూత్ గణేష్ మండలి పూజలో పాల్గొన్న ముప్పిడి భైరవ మూర్తి గుప్తా దంపతులు రాచకొండ సందీప్ గుప్తా దంపతులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని వైశ్య యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు ఘనంగా గణనాథునికి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైశ్య యూత్ గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు ముప్పిడి భైరవమూర్తి గుప్తా దంపతులు, రాచకొండ సందీప్ గుప్తా దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య యూత్ గణేష్ మండలి అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తా, ఉప్పల సంతోష్ గుప్తా, ఓరా విట్టల్ గుప్తా పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.



# భూలక్ష్మి నగర్ అయోధ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 3):**

హయత్ నగర్ డివిజన్ పరిధి భూలక్ష్మి నగర్ లో అయోధ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. అయోధ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 1500 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వనస్థలిపురం గ్రీన్ బకెట్ బిర్యాని వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి కార్యదర్శి, భూలక్ష్మి నగర్ ఈసీ మెంబర్ హృతిక్, యూత్ సభ్యులు సంతోష్, భాను, సాయికుమార్, అఖిల్, పవన్, రోషన్, శ్రీకర్, రిషి, అజయ్, అమర్, వీర్, తదితరులు పాల్గొన్నారు.



# దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ పరిది దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 2000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పునూరి పవన్ కుమార్ రెడ్డి- విజయలక్ష్మి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు డి రమేష్, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పి శోభన్, గౌరవ అధ్యక్షుడు యాదిరెడ్డి, కోశాధికారి బి. కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# గణపతి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన అధికారి వి. గణపతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మందమర్రి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి వి.గణపతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో మొదటి సారి విగ్రహం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును అభినందించారు. శరీరక శ్రమలో కార్మికులు పని వత్తిడిలో అధికారులు ఉద్యోగులు ఉండే మున్సిపల్ కార్యాలయంలో గణపతి మండపం ఏర్పాటు చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించడం దైవ సన్నిధిలో ఆత్మానందం కలుగుతుందని అన్నారు.



# సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి

### భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలో సెప్టెంబర్ 5వ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని నవరాత్రుల పూజలు నాలుగో తారీకుతో ముగుస్తాయని, కాబట్టి 5వ తేదీన శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించి, సూర్యాపేట సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో విగ్రహాల నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పి సహకారంతో 14 ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సూర్యాపేట పట్టణంలోని 48:వార్డులలోని విగ్రహాలన్నీ సద్దల చెరువులో నిమజ్జనం చేయాలని వారు తెలిపారు. వేదాంత భజన మందిరం మట్టి గణపతి పూజలు ముగిసిన తర్వాత ఊరేగింపుగా పూల సెంటర్ వద్ద శోభాయాత్ర మొదలవుతుందని వారు తెలిపారు. శోభా యాత్ర కార్యక్రమంలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. సెప్టెంబర్ ఏడవ తేదీన చంద్ర గ్రహణం ఉందని, గ్రహణ ముందు రోజు గానీ గ్రహణం



రోజు గాని గణేశ్ విగ్రహాలకు పూజలు చేయడం మంచిది కాదని వారు చెప్పారు. కాబట్టి అందరు కూడా ఐదవ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ,, దంతాల రాంబాబు, బైరు వెంకన్న, కార్యదర్శి గండూరి రమేష్, భువనగిరి సృజన్, కారింగుల ఉపేందర్ విహెచ్పి జిల్లాఅధ్యక్షులు, చీకూరి కృష్ణ, కోడి లింగయ్య, గుండా వెంకన్న, మహంకాళి సోమయ్య, బైరు విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

### - గవర్నర్,రాష్ట్రపతి ఆర్డినెన్స్ బిల్లును వెంటనే ఆమోదించాలి - హుజూర్ నగర్ పట్టణ బిసి అగ్రనేతలు.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో బుధవారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా,పిసిసి డెలికేట్ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక మని,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలను అమలుకు,

పంచాయతీరాజ్ చట్ట సవరణ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి బిల్లులను ఉభయ సభలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. నమ్మకం అంటే కాంగ్రెస్,కాంగ్రెస్ అంటే నమ్మకమని,పంచాయతీరాజ్ చట్ట సవరణ,బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందని వారు అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్,మున్సిపల్ చట్టాల్లో 50 శాతం పరిమితి బీసీ లకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కమిటీ చైర్ పర్సన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285%ఎ% ని సవరించి, అసెంబ్లీ,మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశామని అన్నారు. గతంలో అసెంబ్లీ,మండలిలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బిల్లులను ఆమోదించి గవర్నర్ కు పంపించామని,హైకోర్టు ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్డినెన్స్



తెచ్చామని,అది కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో ఆదివారం నాడు శాసనసభలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.వెంటనే గవర్నర్, రాష్ట్రపతి బిసి బిల్లును ఆమోదించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు, గల్లా వెంకటేశ్వర్లు,పాశం రామరాజు,మన్సూర్ అలీ,ముషం సత్యనారాయణ,బొడ్డు గోవిందరావు,బెల్లంకొండ వెంకట నారాయణ గౌడ్, కోడి ఉపేందర్,పి.రామ్మూర్తి,మోదాల సైదులు,కంకణాల పుల్లయ్య,కస్తాల సైదులు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకుయూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలి

### - డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్03**

మునగాల: రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడువాయి వ్యవసాయ సహకార ప్రాథమిక సొసైటీ ముందు యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యూరియా కోసం రోజుల తరబడి సహకార సొసైటీల ముందు లైన్లో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు.యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు లైన్లో నిలబడుతూ పడిగాపులు కాస్తూ చెప్పులు,సెల్ ఫోన్లు వస్తువులు పెట్టి అక్కడే పడిగాపులు కాస్తున్న వారికి సరిపడా యూరియాను అందించలేకపోతున్నారని అన్నారు.తాడువాయి సొసైటీ పరిధిలో 13 గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే రోజుకు రెండు వందలబస్తాల యూరియా వస్తే అందరికీ ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు ముందస్తు అంచనాలు వేసి సొసైటీలకు యూరియాను పంపిణీ చేయడం లో పూర్తి నిర్లక్ష్యం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయ సీజన్ లో సకాలంలో యూరియా అందకపోవడం వలన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.వరి పత్తి వేపుగా పెరగాలంటే యూరియా తప్పని సరి పరిస్థితుల్లో అవసరం ఉంటే సకాలంలో అందించకపోవడం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. గత అనేక రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. యూరియా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలనీ రాష్ట్రానికి రావలసిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా



తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సకాలంలో యూరియాని అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బాధ్యతారహితంగా వ్యవహరించకుండా రైతుల పక్షాననిలబడాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలకు రైతాంగం సమస్యలు పట్టకుండా రాజకీయాలకు పరిమిత మైతున్నారనీ అన్నారు.కేంద్ర మంత్రులు యూరియాను రాష్ట్రానికి తెప్పించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శ చేయడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా నాయకులు షేక్ సైదా, రైతులు మాతంగి పుల్లయ్య, పాపారావు, శివరామకృష్ణ, వెంకన్న,బాలకృష్ణ, సైదులు, లతోపాటు సొసైటీ పరిధిలోని 13 గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సామాజిక ప్రగతి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద వర్గాల పిల్లలను చదువు ద్వారా గొప్ప వారిని చేసిన మహనీయుడు గోవిందు నాయక్ అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు ఆధ్వర్యంలో హుజూర్నగర్ కౌండిన్య ఫంక్షన్ హాల్ లో తాళ్ల మల్కాపురం ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ గోవిందు నాయక్ సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. మారుమూల తండాలోని పేద కుటుంబంలో జన్మించిన గోవిందు నాయక్ గొప్ప ఉపాధ్యాయునిగా ఎదిగి ఆదర్శప్రాయుడుగా నిలిచారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుల ఫోరం సూర్యపేట జిల్లా ప్రతినిధులు వెంకటేష్ ఉపేందర్ తదితరులు గోవింద నాయక్ కుటుంబానికి 63 వేల రూపాయల చెక్కుఅందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టియు ఉపాధ్యక్షుడు కే వి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకుడు ధరావత్ మోతిలాల్, మండల విద్యాధికారులు చత్రు నాయక్, సైదా నాయక్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సువర్ణ ,నాగమణి ఎస్టియుతో పాటు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## కోట అనసూర్య మృతి బాధాకరం - కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 3**

మునగాల:మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు స్వర్గీయ కోట అనసూర్య దశదిన కర్మ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య గారి సహకారం తో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు 50 కేజీ ల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమపంగు గోపి, మాజీ వార్డు సభ్యులు జిల్లేపల్లి బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి వినయ్,కోట దానియేలు, రాగిశెట్టి శ్రీను, మాతంగి శోభన్ బాబు, కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# మద్దిమడుగు కు డీలక్స్ బస్సు ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లా మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నూతనంగా ఏర్పాటు చేసిన సెమీ డీలక్స్ బస్సును డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. దేవరకొండ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి డిండి, అచ్చంపేట మీదుగా మధ్యాహ్నం 12:45 గంటలకు మద్దిమడుగు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి అక్కడ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు దేవరకొండ చేరుకుని, సాయంత్రం 6 గంటలకు మాచర్లకు బయలుదేరి రాత్రి 8 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. మరుసటి రోజు ఉదయం 6:30 మాచర్లలో బయలుదేరి 8:30 దేవరకొండ చేరుకుంటుందని తెలిపారు. ఈ బస్సులో మహాలక్ష్మి పథకం వర్తించదని అన్నారు. దేవరకొండ ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ వెలుగు కృష్ణయ్య ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు సమద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు...




# నవరాత్రుల్లో భాగంగా దేవాలయం వద్ద మహా అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున సీతారామ స్వామి దేవాలయం నవరాత్రులలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవరకొండ పట్టణానికి చెందిన వనం శ్రీనివాసులు జ్యోతి (పద్మావతి క్లాత్) దంపతులు బి ఆర్ ఎస్ నాయకులు వడ్త్తే రమేష్ నాయక్ ఆర్థిక సహాయంతో వందలాది మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారని ప్రెసిడెంట్ ఇడం రాములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులలో భక్తులకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి హాజరై దాతలను అభినందిస్తూ అన్నదానాలు విరివిరిగా నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం అందించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజెంట్ ఇడం రాములు,ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, డిసి పగిడిమర్రి రఘురాములు, నక్క వెంకటేష్ యాదవ్ ,వనం శ్రీనివాసులు, వైభవ్ ,ఎన్ ఎన్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి**

**పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలని**

**గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 3**

మునగాల: గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్, కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగినది.ఈసందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ, గ్రామపంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు.పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరినారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, శ్రామికమహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీసభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య,సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ,విమల,కుమారి, డి రవి, తదితరులుపాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నూతన మండల కమిటీ ఎన్నిక




**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 03,**

భవన నిర్మా ణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం అంత పోరాటాలకు సిద్ధం కావాలని లేబర్ కార్డులు ఇండ్ల నిర్మాణం వస్తున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది అధ్యక్షుడిగా రేవల్లి యాదయ్య ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బూడిద యాదగిరి మరో ఉపాధ్యక్షులుగా కొత్త గొల్ల వెంకటయ్య,సహాయ కార్యదర్శిగా పదాసు యాదయ్య, మరో సహాయ కార్యదర్శిగా కోమ్ము కొండలు కోశాధికారిగా కామనబోయిన ఈశ్వరయ్య కమిటీ సభ్యులు దోటీ నరసింహ, గడ్డం వెంకటేశ్వర్లు, జిలకర యాదయ్య ఎడ్ల దశరథ మరో 10 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది .

## మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన మండలవిద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు"ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 03**

మునగాల: మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ కలకోవలో ఎస్. జి.ఎఫ్.గేమ్స్ మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని శారీరక మానసిక దృఢత్వాన్ని క్రమశిక్షణ అలవర్చుకునేటట్టు దోహదచేస్తాయని క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ మరెన్నో క్రీడాకార్యక్రమాలు చేపట్టాలని క్రీడా ప్రారంభకులు అన్నారు. ఈకార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కలకోవ ప్రధానోపాధ్యాయులు తేజరాం , క్రీడలప్రధాన నిర్వాహకులు పప్పుల వీరబాబు, జిల్లా పరిషత్ హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పనస లక్ష్మీ శంకర్,మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, సిపిఎంనాయకులు మండవ వెంకటాద్రి, మండవ వీరబాబు, కాంగ్రెస్ నాయకులు మండవ చంద్రయ్య, గెజిటెడ్ హెడ్మాస్టర్ లు మైనం శోభన్ బాబు,కొల్లు శ్రీనివాస్, పందిరి నర్సిరెడ్డి, పీడీలు కళ్యాణ్, కవిత,గోవిందరెడ్డి,పాషా, నాగేశ్వరరావు,గురవయ్య , తదితరులు పాల్గొన్నారు.



## మాతృమూర్తినీ కోల్పోయిన 4నెలల పసి బాబును ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మాతృమూర్తిని కోల్పోయిన నెలల పసికందును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్ ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గసబ పంచాయతీ, మొర్రిగుడ గ్రామానికి చెందిన పాంగి. బుచ్చులమ్మ (వయస్సు 26సంవత్సరం )గత నెల రోజుల నుండి అనారోగ్యంతో బాదపడుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందిందనీ చెప్పారు. ఈమెకు నాలుగు నెలల పసి బిడ్డ ఉందని చెప్పారు. దాతలు, అలాగే ప్రభుత్వం పసి బాబుకు ఆదుకోవాలని కోరారు. అలాగే నెల రోజులు సరిపడ్డ పాల డబ్బాలు నిమిత్తం కొంత నగదును కుటుంబ సభ్యులకు సహాయం చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాంగి. దొరబాబు, వంతాల. సుబ్బారావు, పాంగి. కొత్తు, వంతాల. గంగాధర్ పాల్గొన్నారు.



## సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలి సహాయ కలెక్టర్ సాహిత్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలని పాడేరు సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు.బుధవారం సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడుతో కలసి పాడేరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సందర్శించారు. పర్యటనలో రోగుల విభాగం, రోగుల విభాగంలో కాసులాలిటీ, అత్యవసర కేసులు, వార్డులు – మెడికల్, సర్జికల్, గైనెక్ డిపార్ట్మెంట్ సందర్శించారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత అవసరం అన్నారు. అలాగే రోగులకు మందులు అందజేశారు. ప్రయోగశాల, ఎక్స్రే, స్కాన్ సెంటర్లు పనితీరు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి – డెలివరీ రికార్డులు పరిశీలించారు. రెఫరల్ సర్వీస్, అంబులెన్స్ సేవలు పై ఆరాతీశారు.ఈ పర్యటనలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. హేమలతా దేవి, గైనకాలంజస్ట్ డా. నరసింగ రావు, వివిధ విభాగల హెచ్ఓడిలు ఉన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

### 45 వార్డ్ మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలలో ఐకమత్యాన్ని, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్ మణి దంత వైద్యశాల సమీపంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద గండూరి పావని కృపాకర్ దంపతులు ముఖ్య అతిధిగా పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా నగర్ లో ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం హర్షనీయమని అన్నారు. వినాయకుని దయతో ప్రతి ఒక్కరు తాము చేస్తున్న పనులలో విజయం సాధించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బీరెల్లి శేశిరెడ్డి, తండు మహేష్, పిల్లుట్ల రవి,సామ నవీన్ రెడ్డి, మధు చిలకమర్రి మహేష్, అరుణ్, నరేష్, డాక్టర్ తన్నీరు రాంప్రసాద్, డాక్టర్ తన్నీరు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## మునగాల మండలం మొద్దుల చెరువు లో గుర్తుతెలియని శవం లభ్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 3**

మునగాల:మండల పరిధిలోని,సుమారు30బి35 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం మునగాల మండలం మొద్దులచెరువు స్టేజ్ వద్ద గల చెరువు నందు పడి ఉన్నాడు.. శరీరం పై బ్లాక్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్ట్ దానిపై బ్లూ అడ్డు, నిలువు గీతలు ఉన్నాయ్, లోపల గ్రీన్ కలర్ టీ షర్ట్ కలిగి ఉన్నాడు, మీడియం పర్సనాల్టీ, 5.3 ఎత్తుఉన్నాడు, కుడి చేతికి తాయిత్త కట్టిఉంది. సుంతి చేసి, చిన్న గడ్డం ఉంది. ఆచూకీ తెలిసిన వారు మునగాల ఎస్సై: 8712686048, మునగాల సీఐ: 87126 86011 లను సంప్రదించగలరు...



## డుంబ్రిగూడ మండల విద్యాశాఖ అధికారి 2గా జి. గేన్ను బాధ్యతలు స్వీకరణ

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

డుంబ్రిగూడ మండల విద్యాశాఖ అధికారి 2 గా జి. గే న్ను బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంఈఓ సుందర రావులకు జాయినింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థ విద్యాలయాల అభివృద్ధికై బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం విద్యాశాఖ అధికారి జి .గే న్ను మాట్లాడుతూ అధికారుల సహజ సహకారాలతో విద్యావ్యవస్థ అభివృద్ధికి శక్తికి మించి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంఈఓ జాన్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్ అప్పలరాజు ఉపాధ్యాయులు సత్యనారాయణ శ్రీను సిఆర్టి లు పాల్గొన్నారు.



## జీపుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శి లు వైఖరి ఎటువైపు...?

### కొమ్మోజీ కి కొమ్ముకస్తున్న యూనియన్ నాయకులు....?!

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



జీపుల సాసి నెంబర్లు మార్పు మొదలు కొని రికార్డులు జిమ్మికులు చేయడం వరకు కొమ్మోజీ దిట్ట.... అమాయక గిరిజనులకు కట్టబెట్టడం చేసి సొమ్ము చేసే కొమ్మోజీ కి యూనియన్ నాయకులు అద్యక్ష కార్యదర్శు వెనకేసుకొని రావడం, కొమ్ముకయడం ఎంతవరకు సబబు అని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వరుస కథనాలు వస్తున్న అద్యక్ష కార్యదర్శు స్పందించడం లేదంటే అద్యక్ష కార్యదర్శు ల ప్రమేయం కూడా ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతున్నట్లు ఉంది. జీపుల జిమ్మికులు బాగోతం అనేక అంశాలు వెలుగులోకి వస్తుంది. కొండ తవ్వేకొద్దీ అనేక రకాల అంశాలు వెలుగులోకి వస్తుంది. కొమ్మోజీ చేసే ప్రతి బాగోతం యూనియన్ నాయకులు అద్యక్ష కార్యదర్శు పాత్ర పోషిస్తునట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ముగ్గురు కూడా ఇప్పటి వరకూ స్పందించక పోవడమే ఇందుకు ఉదాహరణగా చెప్పాక తప్పదు. ఏది ఏమైనప్పటికీ జీపులు జిమ్మికుల బాగోతం యూనియన్ నాయకులు అద్యక్ష కార్యదర్శు స్పందిస్తారో లేదో వేచిఉండాల్సి.

## ముకుందాపురం గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక అధ్యక్షులుగా రేసు జగదీష్

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 4**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక జరిగినది మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు మద్దిరాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు ముకుందాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా రేసు జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ కు గ్రామ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా అధిష్టానం సూచనల మేరకు పార్టీని ముందుకు తీసుకెళ్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి ముకుందాపురం మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి మోడం వెంకన్న మరియు మీసాల పరశురాములు మూరగుండ్ల సోమయ్య మూరగుండ్ల శ్రీనివాస్ మీసాల వెంకన్న మీసాల మోహన్ పడిశాల కృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వరుసగా నాలుగో సారి గణేష్ లడ్డు దక్కించుకున్న చల్లా కిరణ్ యాదవ్ - అనిత దంపతులు



**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 3**

వేములపల్లి లో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు 26 వార్షికోత్సవంలో భాగంగా గణేష్ లడ్డు వేలంపాట నిర్వహించగా వరుసగా నాలుగోసారి దక్కించుకున్న ఈసారి లడ్డు వేలంలో 50,116కు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నీలగిరి వార్తాపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చల్ల కిరణ్ యాదవ్ నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి చేయాలి

### శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు నిబంధనలకు విరుద్ధంగా డిజే నిర్వహిస్తే చర్యలు తప్పవు.

### వేములవాడలో రేపు జరిగే గణేష్ నిమార్జననికి 200 మంది సిబ్బందితో బందోబస్తు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గణేష్ మండపాలను వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ తో కలసి సందర్సించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడలో రేపు జరిగే నిమార్జననికి 200 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా ప్రణాళిక చేసుకోవాలని పోలీస్ వారి సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ ఏలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డిజే లకు అనుమతి లేదని నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు ఏర్పాటు చేసిన డి.జే యజమానులతో పాటుగా మండపాల నిర్వహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ప్రకృతి వ్యవసాయ సాగును పరిశీలించిన గుజరాత్ బృందం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మోడల్ మండలంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని గుజరాత్ బృందం పరిశీలించింది. మండలంలోని జి కొత్తపల్లిలో రైతులు చేసిన ప్రకృతి వ్యవసాయ సాగును బుధవారం ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డీపీఎం లచ్చన్న ప్రకృతి వ్యవసాయం ప్రాథమిక అంశాలను వివరించారు. రైతులను వర్గాల వారీగా చర్చించి, యు ఆర్ వి ఐ యాప్ అప్డేట్స్, పీఎండిఎస్ ప్రయోజనాలు, ద్రవజీవామృతం, ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్, బీజామృతం వాడుకలను వివరించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు అత్యసంకలో పాల్గొన్నారు.

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి

## - మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి గా శ్యామ్ సుందర్ గౌడ్.దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనం రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వినాయక నిమజ్జనం సందర్భంగా తేదిబీ 05-09-2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి తేదిబీ07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్.,

వరంగల్, హన్మకొండ మరియు కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్. వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా తేది: అనగా 05-09-2025 మధ్యాహ్నం 12:00 నుండి మరుసటి రోజు తేది: 07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కోనసాగుతాయి. భారీ వాహానాలకు ట్రాఫిక్ ఆంక్షలు. 1. ములుగు- భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను. 2. భూపాలపల్లి - పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి కరుణాపురం- వెంకటాపురం-ఐనవోలు- పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్ ఎక్కి వెళ్ళవలెను. 3. భూపాలపల్లి- పరకాల నుండి వచ్చు భారీ వాహానాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు- గొర్రెకుంట నుండి వెళ్ళవలెను. 4. కరీంనగర్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు భారీ వాహానాలు చింతగట్టు వద్ద %ా== % పైకీ వెల్లి %ఖ%-టర్న్ తీసుకొని కరుణాపురం- వెంకటపూర్- ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్కి ఎక్కి వెళ్ళవలెను. 5. ఖమ్మం నుండి కరీంనగర్- హైదరాబాద్ వైపు వెళ్ళు భారీ వాహానాలు పున్నేలు క్రాస్ రోడ్, ఐనవోలు ఆర్చ్- వెంకటపూర్- కరుణాపురం మీదుగా వెళ్ళవలెను
6. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళు భారీ వాహానాలు కరుణాపురం- వెంకటపూర్-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ నుండి ఖమ్మం వెళ్ళవలెను. 7. సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు. 8. హైదరాబాద్ నుండి నర్సంపేట వైపు వెళు భారీ వాహానాలు కరుణాపురం నుండి %ా==% మీదికి వచ్చి ఆరెపల్లి వద్ద దిగీ కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు- గొర్రెకుంట మీదుగా వెళ్ళవలెను. 9. నర్సంపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్లు భారీ వాహానాలు గొర్రెకుంట- జాన్పీరిలు- రెడ్డిపాలెం- కొత్తపేట -%ా==% మీదుగా వెళ్ళవలెను. వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహానాలకు ట్రాఫిక్ ఆంక్షలు 10. ములుగు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.
11. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. 12. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను. 13. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.
14. ఖాజీపేట నుండి వరంగల్ వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహానాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, %ఖ.ఖ.జ% జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, %వీ+వీ%, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు, %ఔస్త్రశ్రీ% బస్టాండ్, వెంకట్రామ మీదుగా వెళ్ళవలెను.
15. వరంగల్ వైపు నుండి ఖాజీపేట వైపు వెళ్ళవలసిన కార్లు ఇతర చిన్న వాహానాలు వెంకట్రామ-%ఔస్త్రశ్రీ% బస్టాండ్- హెడ్ పోస్టాఫీసు- అండర్ బ్రిడ్జి- పోతన జంక్షన్-జెమిని- %వీ+వీ%- ములుగు రోడ్డు- పెద్దమ్మగడ్డ- %ఖ.ఖ.జ% జంక్షన్- వడ్డేపల్లి చర్చి- ఫాతిమా జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. వినాయక నిమజ్జ వాహానాలకు ట్రాఫిక్ ఆంక్షలు16. సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహానాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను. 17. శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహానాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను18. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను. 19. చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహానాలు ఏనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను. 20. నిమజ్జనం రోజున శోభా యాత్ర వెల్లే, మార్గములో మరియు నిమజ్జనం జరిగే ప్రదేశంలో వాహానాలు నిలుపరాదు. ప్రజాలు అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సిపి కోరారు.



# శ్వేతార్క గణపతి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది బ్రహ్మశ్రీ కులకరి మహేష్ శర్మ జోషి మల్లికార్జున శర్మ గజవాడ అనంత ఆచార్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు తొలుత జేష్ఠ అమ్మవారిని ఉద్వాసన పూజ నిర్వహించుకుని అనంతరం లక్ష్మీదేవి కుంకుమ పూజలను సామూహికంగా సర్వాంగ సుందరంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.



# బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

## ఎన్ ఐ యు ఏ. సెక్రటరీ నితేష్ అనిరుత

## డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

## నగరం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎన్ ఐ యు ఏ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్) సెక్రటరీ నితేష్ అనిరుత అన్నారు.బుధవారం డిల్లీ నుండి ఎన్ ఐ యు ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వర్చువల్ గా పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎన్ ఐ యు ఏ సెక్రెటరీ మాట్లాడుతూ నగరం లో కాంప్రెషెడ్ బయోగ్యాస్ ప్లాంట్( సి బి జీ) ఏర్పాటు కొరకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) తయారు చేయాలని ఇందుకు.సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ప్రాజెక్ట్ లో భాగం గా సేకరించిన చెత్త పరిమాణాన్ని లెక్కించడం తదితర అంశాల పై సెక్రటరీ తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# 104 లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు రెగ్యులర్ చేయాలి

## - స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన 104ఫార్మసీ ఆఫీసర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య మైన సమస్యలు104 సర్వీస్ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు కంటిన్యూ యేషన్ ఇచ్చి పెండింగ్ లో ఉన్న 5 నెలలు వేతనాలు వెంటనే ఇప్పించాలి. 17 సం. లుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ సేవలను గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలి. లేనిచో 300 ఓ సి యస్ క్రింద నియమించాలి.పై సమస్యలు అన్నింటి మీద రాష్ట్ర ఉన్నతాధి కారులకు, హెల్త్ మినిస్టర్ కి కలిసి పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని సెంట్రల్ కమిటీ ద్వారా హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్,యాదాద్రి జిల్లా గాదె.శ్రీనివాస్,వైకుంఠం ములుగు,నారాయణ సిద్ధి పేట,మన్మధ రావు ఖ మ్మం, హేమలత కరీంనగర్, ప్రభావతి హన్మకొండ, రవి కుమార్ కొత్తగూడెం, జ్యోతి మహబూబాద్ రవీందర్ మహబూబాద్, సుధా కొత్త గూడెం,ధర్మ రాజు వరంగల్,రంగ రావు వరంగల్ సృజన వరంగల్,ప్రశాంతి ములుగు సరళ రాణి హన్మకొండ,సుధా రాణి వరంగల్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 7న వరంగల్ నడిబొడ్డున ఉన్న గోవిందరాద్రి కొండ పై గోవిందాద్రి గోశాల లో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండైన శ్రీ గోవిందరాజస్వామి గుట్టపైన ప్రతి పౌర్ణమి రోజున గర్నెపెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం వారి ఆధ్వర్యంలో గోవిందాద్రి గుట్టపైన దివి 7-9-2025 ఆదివారం ఉదయం 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం వందల మందితో నిర్వహించుటకు ఏర్పాట్లు చేయటం జరుగుచున్నది

బుధవారం గోవిందాద్రి గుట్ట మెట్ల ప్రవేశ ప్రాంగణమందు గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వారియోగుల శ్రీనివాస స్వామి వారి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. పెద్ద ఎత్తున గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ గ్రూప్ సభ్యులు అదేవిధంగా అర్చక స్వాములు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగినది ఆలయ అర్చకులు గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ స్వామి. తాడూరి గోపి స్వామి. వరయోగ ప్రసాద్ స్వామి. వరయోగుల నరేష్ స్వామి. మురళి కృష్ణ స్వామి లతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఆప్ లో నమోదు చేయాలి

## - బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సానిటరీ ఇన్స్పెక్టర్ లు చెత్త తరలింపు వాహనాల సమాచారం ఆప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సానిటరీ ఇన్స్పెక్టర్లతో వివిధ శానిటేషన్ అంశాల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్న సానిటరీ ఇన్స్పెక్టర్ ల కోసం ప్రత్యేక అప్ ను రూపొందించి చెత్త తరలింపు వాహనాలు మరమ్మత్తులకు గురి అయినప్పుడు అట్టి వాహనానికి సంబంధించిన నంబరు తో పాటు ఫోటోలను జతచేసి సంబంధిత డ్రైవర్ దగ్గర నుండి రిక్వెస్ట్ లెటర్ తీసుకొని ఇట్టి అప్ లో వార్డు వారిగా అప్లోడ్ చేయడం వల్ల నేరుగా నోటిఫికేషన్ సంబంధిత ఏ ఈ కి వెళ్లేవిధం గా రూపొందించడం జరిగిందని దీనివల్ల వాహనాల మరమ్మత్తులో జాప్యాన్ని వివరించే విధంగా జవాబుదారీతనం ఏర్పడుతుందని, స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు కాంపాక్టర్లు డంపర్ బిన్ లు తదితర వాహనాల మీద ఎంతమంది సిబ్బంది పనులు చేస్తున్నారని? రెండుసార్లు అటెండెన్స్ నమోదు చేసే సిబ్బంది 1900 వరకు ఉన్నారని, నాలుగు సార్లు అటెండెన్స్ వేసే సిబ్బంది 800 మంది ఉన్నారని వారిని ప్రత్యేకం గా వేరు చేసి అటెండెన్స్ నమోదు చేసేలా చూడాలని పారిశుధ్య సిబ్బందిని స్ట్రీమ్ లైన్ చేయడంతో పాటు సుదీర్ఘకాలం గైర్హాజరు అయిన సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని అటు నోటీసులకు స్పందించకుంటే విధులు నుండి తప్పించాలని, జవాన్లు పారిశుధ్య సిబ్బంది ముందస్తు సమాచారం లేకుండా విధులకు రాకుండా కొనసాగితే సర్వీస్ నుండి తొలగించాలని వినాయక నిమజ్జనానికి సంబంధించి సానిటరీ ఇన్స్పెక్టర్లు పారిశుధ్య సిబ్బంది జవాన్లు 24 గం.లు విధుల్లో ఉండాలని ఎవరికైతే ఆహార సరఫరా కు కేటాయించారో వారికి మాత్రమే టోకెన్లు ఇవ్వాలని వారు మాత్రమే ఆ సెంటర్ లో అటెండెన్స్ వేసేలా చూడాలని ట్రేడ్ లైసెన్స్ విషయంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు అప్డేట్ లేరని, ట్రేడ్ లైసెన్స్ లు జారీ చేయడం తో పాటు ట్రేడ్ వసూలు పెరిగేలా చూడాలని వారి పరిధి లో గల కమర్షియల్ స్ట్రెచెస్ ను గుర్తించి వారి పరిధి లో ఎన్ని కమర్షియల్ స్ట్రెచెస్ ఉన్నాయో వాటికి యూజర్ ఛార్జ్ లు వసూలు చేయాలని కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్లకు ఏజెన్సీ ద్వారా ఇవ్వడం సరైనదేనా? ఇలా ఏజెన్సీకి కేటాయించడం ద్వారా ఎలా ఉంటుందో ఎందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్



తయారు చేయాలని, కమర్షియల్ కు సంబంధించిన కమర్షియల్ అపార్ట్మెంట్ లను గుర్తించి లిస్టు అవుట్ చేసుకుని కాంపోస్టు ఎరువు (ఆన్ సైడ్ కంపోస్ట్)తయారు చేసుకోవాలని కోరుతూ వారికి నోటీసులు జారీ చేసి ప్రోత్సహించాలని, వాహనాలు రెగ్యులర్ గా మరమ్మత్తులకు గురి అవుతున్నందున డ్రైవర్లకు సూచనలు చేస్తూ పోతన నగర్,బాలాసముద్రం ట్రాన్స్ఫర్ స్టేషన్ లతోపాటు రాంపూర్ డంప్ యార్డ్ తో పాటు ఇతర పార్కింగ్ ప్రాంతాలలో వాటర్ సర్వీసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి డ్రైవర్ లు వారి వాహనాలను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేసుకునేలా సానిటరీ ఇన్స్పెక్టర్ లు బాధ్యత వహించాలని 100% ప్రతి గడప నుండి చెత్త సేకరణ జరగాలని చెత్త సేకరణకు వెళ్లే స్వచ్ఛ ఆటోల రూట్ మ్యాప్ పక్కా గా ఉండాలని ఏ ఇంటికి ఏ సమయం నకు ఆటో చేరుకుంటుంది వంటి ఖచ్చితమైన సమాచారం ఉండాలని అన్ని ఆటోల సమాచారం ఐ సి సి సి తో అనుసంధానం చేయాలని ఆటో నంబర్ నమోదు చేయగానే డాష్ బోర్డు పైన వాహన కదలికలు కనిపించేలా ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వన దేవతలు సమ్మక్క-సారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి

**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర.**

**రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం.**

**రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.., పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా... మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా... తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా



పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమోరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని... అందుకే, మేడారం - ఊరట్టం, మేడారం - కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని... మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్దీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్? ప్లాన్?లో మొత్తం రెండు ఫేజ్?లు గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు. మాస్టర్ ప్లాన్ బడ్జెట్ వివరాలు మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా. అందులో పలు కీలక వాటికి కేటాయించిన తీరుతెన్నులు పరిశీలిద్దాం.గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.భక్తుల అకామిడేషన్? నిమిత్తం రూ. 50 కోట్లు రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

# 29వ డివిజన్ శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ

**కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం 29వ డివిజన్లోని రామన్నపేట గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా వారిని కలవడం జరిగింది కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ బుద్ధ జగన్ , సీనియర్ నాయకులు చెన్నమల్లు తదితరులు కలవడం జరిగింది



# యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

**ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి**

**చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్, మేర యువ భారత్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్, వరంగల్. చింతల అన్వేష్ ఓ ప్రకటనలో తెలిపారు. సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.

వారం రోజుల పాటు హన్మకొండ, వరంగల్ లో జరిగే ఈ శిక్షణ శిభిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుంది.దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు:-1. ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్ ప్రూఫ్ లో వరంగల్ , హన్మకొండ జిల్లాలకు చెందిన వారై ఉండాలి.2. వయస్సు 18 - 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి.5. దరఖాస్తుకు ఈ నెల 6 చివరి తేది.గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సేవా దృక్పథమే తన ఎజెండా 200 మంది మహిళలకు చీరల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజా సేవే తన ఏజెండాగా ముందుకెళుతున్నాడు ఓ యువ నాయకుడు గత కొన్నేళ్ల నుంచి కార్యక్రమం ఏదైనా అందులో సేవా దృక్పథమే తన బాధ్యతగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే బుధవారం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 36వ డివిజన్ లోని ఆదర్శ నగర్, జీబీ నగర్, పుప్పాలగుట్ట, చంద్రవదన్ కాలనీ, ఏసీ రెడ్డి నగర్, చింతల్ ప్రాంతాల్లో ప్రతిష్టంప చేసిన వినాయక మండపాల వద్ద ఆయా ప్రాంతాలకు చెందిన 200 మంది ఆడబిడ్డలకు సుమారు లక్ష రూపాయల విలువ చేసే చీరలను స్థానిక బీజేపి నాయకులు ఆడెపు వెంకటేష్ బుధవారం ఉచితంగా అందచేశారు. ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఎక్కడ చూసినా డీజే శబ్దాలతో ఇతరాత్ర ఆధునిక పోకడలతో సంస్కృతికి భిన్నంగా జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయలకు అనుగుణంగా మహిళలంతా ఒకే వేశాధారణాలతో ఉత్సవాలు జరుపుకోవాలనే సదుద్యేశ్యంతో మహిళలకు చీరలు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో వినాయక మండప అధ్యక్షులు, కమిటీ సభ్యులు, యూత్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవకు మారుపేరు ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ ఏవి వి జూనియర్ కాలేజ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ,అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, దీనికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి వాలంటీర్ల ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాతీయ సేవా పథకం గాంధీజీ ఆశయాల కనుగుణంగా 24 సెప్టెంబర్ 1969 లో "నాకోసం కాదు మీకోసం" అనే మోటో తో భారత ప్రభుత్వ యువజనులు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించబడినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు సమాజం పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉంచడమే విద్యార్థులను తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజ సేవ ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించి ఉన్నత పౌరులుగా తీర్చి తీర్చిదిద్దడం దీని యొక్క లక్ష్యం అని అన్నారు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ లో వివిధ సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు చైతన్య కార్యక్రమాలు లఘు నాటికలు ర్యాలీలు ద్వారా ప్రజలను చైతన్య పరిచారని ముఖ్యంగా రక్తదానము హెచ్ఐవి పర్యావరణ పరిరక్షణ ఓటర్ అవేర్నెస్ మేడారం ఐనవోలు జాతరలో సేవలు విద్యార్థులకు శ్రమ విలువ, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన లభిస్తాయని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ సంజీవ , బరపాటు గోపి , అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్ ,డాక్టర్ వి శ్రీధర్, వై చండీశ్వర్, విజ్ఞాన్ ,శ్రీమతి స్వప్న తదితర అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.




# టిఆర్ఎస్ ముఖ్య నాయకుల పై సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి

**వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రెస్ మీట్ లో నిజా నిజాలు చెప్పినారు హరీష్ రావు సంతోష్ రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపరులని కవిత చెప్పినారు తక్షణమే వీరుపై సిబిఐ ఎంక్వయిరీ వేసి నిజంగాదార్థాలు బయటికి తీసి వీరిని తక్షణమే శిక్షించాలని వీరి అవినీతి సంపాదించిన డబ్బులు అన్ని ఆస్తులను రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరినారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ సొంత నిధులతో రోడ్డు మరమత్తులు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామ మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర రావు గ్రామంలో సొంత ఖర్చులతో రోడ్డు మరమత్తులు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రోడ్డు పూర్తిగా బురద కావడం నీరు నిలవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతిభ వెంకటేశ్వర రావు తెలిపారు. సొంత ఖర్చులతో తాత్కాలిక మరమత్తులు చేసినట్లు తెలిపారు..




# హిందూ ఉత్సవ కమిటీ సభ్యుల సహకారం అభినందనీయం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో బుధవారం హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పట్టణం లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 156 గణపతి మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, సిఐ శశిధర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏ.ఈ శ్రీనివాస్, సింగరేణి ఏరియా సెక్యూరిటీ అధికారి నగునూరి రవి కుమార్, ఎస్సై రాజశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును, తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, సిఐ శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ గణపతి మండపాల నిర్వాహకులు నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు అని అన్నారు. శోభాయాత్రలో విద్యుత్ తీగలు, గణపతి విగ్రహాలను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నిర్వాహకులకు అవసరమైన సహకారం అందించేందుకు సింగరేణి యాజమాన్యం, మున్సిపాలిటీ, పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని అన్నారు. సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. నవరాత్రి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపు కావాలని డీజే సౌండ్ సిస్టమ్ లకు అనుమతులు లేవని, మద్యం మత్తులో ఉంటే అరెస్ట్ చేస్తామని అన్నారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఓల్డ్ బస్టాండ్ వేదికగా ప్రతి గణపతి మండపాల నిర్వాహకులకు లడ్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అనంతాచార్యులు, బండారి సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, సోతుకు సుదర్శన్, బోరిగం వెంకటేష్, దుర్గ రాజు, ఓం ప్రకాష్, వనం నరసయ్య, కొలిపాక సదానందం, రాచర్ల శివ, రాచర్ల రవి, రాగిడి రామిరెడ్డి, అర్చకులు భవానీ మంతెన సతీష్ స్వామి, హనుమాన్ ఆలయం అర్చకులు సునీల్ శర్మ, గడ్డం అనిల్, శ్రీమర్ట్ శ్రీధర్, భూపెల్లి కనకయ్య, మాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ సిద్ధి బుద్ధి సమేత సంకష్టహరమహాగణపతి కల్యాణ మహోత్సవ సమాహ్వానము

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి..**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో (తేది:04-09-2025 గురువారము రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము శ్లో.సిద్ధిబుద్ధి ప్రదందేవం విద్యాజ్ఞాన ప్రదాయకమ్? కామారెడ్డి గణాధీశం వందే సంకష్టహారకమ్? అస్మత్ గురువరేణ్యులు, ప్రాతఃస్మరణీయులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురు దంపతుల ఆశీస్సులతో ధార్మిక,ఆధ్యాత్మిక భక్త మహాశయు లందరికి తెలియజేయునది తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో రేపు అనగా తేది 04-09-2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుద్ధ ద్వాదశి గురువార పర్వకాలములో లోక కల్యాణార్థము శ్రీ సిద్ధిబుద్ధి సమేత సంకష్టహరమహాగణపతి స్వామి వారి కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవముగా జరుగును.

**కార్యక్రమ వివరాలు :**

ఉదయం 9 గంటల నుండి ఆలయ అధ్యక్షులు గౌ.శ్రీమతి శ్రీ సుతారి సుశీల అంజయ్య గారి స్వగృహము నుండి కల్యాణ మండపము వరకు దేవాలయ మాఢ వీధుల గుండా సమస్త భక్తబృందముతో మేళతాళాల మధ్య కల్యాణమూర్తుల ఊరేగింపు జరుగును. మరియు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయ శర్మ గురువు గారి ఆధ్వర్యములో అర్చకులు,గణపతి దీక్షాధారులు,భక్తుల సంపూర్ణ సహకారముతో శ్రీ సిద్ధి బుద్ధి సమేత సంకష్టహర మహాగణపతి స్వామి వారి కల్యాణ మహోత్సవము,ఛప్పన్భోగ్ నివేదన,మహామహిమాన్వితమైన స్వామి వారి లడ్డూ ప్రసాద వేలము,వేద ఆశీర్వచనము తదనంతరము సమస్త భక్తులకు అన్నప్రసాద వితరణ వైభవముగా జరుగును.

**గమనిక :**

1.వివాహ ప్రయత్నం చేసే యువతీ యువకులకు స్వామి వారి కల్యాణ తలంబ్రాలను ప్రసాదముగా ఇవ్వడము జరుగును.కావున వివాహ ప్రయత్నము చేసే వారు తప్పకుండ పాల్గొనగలరు. 2.రేపు అశేష భక్తమహాశయులకు జరగబోయే అన్నప్రసాద వితరణకు భక్తులు ఇష్టపూర్వకముగా తన మన ధన వస్తురూపేణ సహకరించగలరని ప్రార్థన. 3.కల్యాణ తదనంతరము మహిళామణులు సిద్ధి బుద్ధి అమ్మవార్లకు ఒడిబియ్యము సమర్పించవచ్చు. 4.రేపు కల్యాణ మహోత్సవ తదనంతరము మధ్యాహ్నము 12:30 ని లకు దేవాలయ అభివృద్ధి నిమిత్తము నిత్యపూజలందుకున్న మహామహిమాన్విత సిద్ధి బుద్ధి సమేత సంకష్టహరమహాగణపతి స్వామి వారి 3 లడ్డూల వేలంపాటలో అందరూ పాల్గొని గణపతి అనుగ్రహాశీస్సులు పొందగలరు. కావున భక్తమహాశయులు పై కార్యక్రమాలలో తమ సకుటుంబ సపరివార సమేతముగా పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కాగలరని మా యొక్క మనవి. బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ, (ప్రధానార్చకులు) సెల్ - 8885299917. ఆలయ కమిటి : 1.గౌ.శ్రీ సుతారి అంజయ్య (అధ్యక్షులు) సెల్: 94419544942.గౌ.శ్రీ బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)సెల్: 99510531813.గౌ.శ్రీ బెల్దె విశ్వనాథం (కోశాధికారి)సెల్: 9848149611 మరియు కార్యవర్గ సభ్యులు





## నూతన వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మరియు రాష్ట్ర నాయకులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చంటి మహేష్ మౌనిక కుమార్తె నూతన వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మరియు రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పల్లం అన్నపూర్ణ బిజెపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి వంతడుపుల సుధాకర్ జిందం సంతోష్ జిత్తు తదితరులు పాల్గొన్నారు.

## నమో మిషన్ వందే గోమాతరం గౌరవ అధ్యక్షులుగా కరుణాకర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



గోమాత రక్షణే ధ్యేయంగా ప్రతి భారతీయుని కర్తవ్యంగా గోమాతలను కాపాడే రక్షకులుగా నమో మిషన్ వందే గోమాతరం అనే సంస్థ నిర్వాహకులు వీర మద్వి ఆచారి ఫౌండర్ గా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ బుధవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి పలువురుని నియమించింది ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ కు బాధ్యతలు అప్పజేప్పింది ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ గోమాతల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని నాపై పూర్తి నమ్మకంతో ఈ గౌరవ అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పిన వీర మద్వి ఆచారికి జిల్లా బాధ్యులు సలీమ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి పర్యటనకు కరీంనగర్ బయలుదేరిన వేములవాడ నాయకులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ బీజేపీ పట్టణ శాఖ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం రోజున కరీంనగర్ జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర రథసారథి రామచందర్రావు పర్యటన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు బూత్ అధ్యక్షులు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ జండా ఊపి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ సారథ్యంలో పార్లమెంట్ పరిధిలో అన్ని విధాల బిజెపి పుంజుకుంటుందని రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరము పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కార్ల ర్యాలీ ద్వారా తరలి వెళ్లడం జరిగింది అని తెలిపారు.



## పలు బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన నేతలు

### - బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామ మాజీ సర్పంచ్ మూడికె చంద్ర శేఖర్ తల్లి గారైన మూడికె లచ్చవ్వ వేములవాడ పట్టణంలోని సుబ్రహ్మణ్యం నగర్ కు చెందిన ఉటుకూరి ప్రమీల ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ముడికే నరేష్ బూర బాబు మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ ఉమర్ రఫీ ఫర్వేజ్ గోనెల సత్య గౌడ్ గోనెల రాజు బొల్లం పర్శరాములు పిట్టల అంజయ్య, పడిగెల నరేష్ గుడిసె దేవరాజు మెరుగు జల మేక తిరుపతి గుడిసె కొమరవ్వ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలకు రోడ్లకు గండిపడటంతో మరమ్మత్తులు పూర్తి

### - పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి...**

కామారెడ్డి జిల్లాలోని గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆయా మండలాలలో ఎక్కడి రోడ్డు అక్కడ కోతలు పడడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని రిపేరు చేసినట్లు జిల్లా పంచాయతీరాజ్ సి ఈ రామ్ మోహన్ రావు, ఎస్ ఈ బావన్న , ఈ ఈ ఎన్ దుర్గాప్రసాద్, కామారెడ్డి డి ఈ స్వామి దాస్, ఎల్లారెడ్డి డి ఈ గిరి, లు కలిసి తమ సిబ్బందితో రాత్రి అనకా పగలనక ఆయా మండలాలలో తెగిపోయిన రోడ్లను తిరిగి మరమ్మత్తులు చేయించినట్లు వారు తెలిపారు. పూర్తిస్థాయిలో మరమ్మతులకు ఇంకా కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వాటికి అనుమతి రాగానే వాటిని కూడా పూర్తి చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా యధాతథంగా రవాణా సౌకర్యాలు జరుగుతున్నట్లు వారన్నారు. వారం రోజులుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రమించి తెగిపోయిన రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంజయ్, నరేష్, సందీప్, రోడ్లను తిరిగి పునరుద్ధరిచ్చినట్లు అధికారులు తెలిపారు.





## రాజన్న ఆలయ దర్శనం చేసుకున్న రాజమండ్రి ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు శ్రీ సత్య గోపీనాథ్ దాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ భారతదేశ ఇస్కాన్ ఆలయాల అధ్యక్షుడు మరియు రాజమండ్రి ఇస్కాన్ ఆలయ గురువు సత్య గోపీనాథ్ దాస్ వేములవాడ రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రీతికరంగా కోడె ముక్కలు సమర్పించారు అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదపండితులు మరియు అర్చకులచే ఆశీర్వచనం పొందారు ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ సత్య గోపీనాథ్ దాస్ కి శేషవస్త్రం సమర్పించి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు మరియు సీనియర్ అసిస్టెంట్ బోడుసు మహేష్ ఉన్నారు.



## గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్మెడ

### గణేశుని ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ప్రజలపై గణేశుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు బుధవారం పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు భక్తులకు అన్నదానం నిర్వహించి మీడియాతో మాట్లాడారు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పట్టణంలోని ప్రతి వార్డులో నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాధుల మండపాలు ఏర్పాటుచేసి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించడంతో పాటుగా భక్తులకు అన్నదాన నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాననీ తెలిపారు ప్రతి ఒక్కరు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. అనంతరం భగవంతరావునగర్ లోని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు సీనియర్ నాయకులు పోలాస నరేందర్ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ నరాల శేఖర్ గోలీ మహేష్ సిరిగిరి చందు మండల అధ్యక్షుడు గోస్కుల రవి నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ నీరటి మల్లేశం వాసాల శ్రీనివాస్ గడ్డం హనుమాన్లు ప్రసాద్ రావు, ఈర్లపల్లి రాజు గన్నమనేని రామారావు వెంకట్ రెడ్డి ప్రేమ్ చారి సందీప్, ఉమర్ రఫిక్ పర్వేజ్ రాసురి రాజేశం బత్తుల మహేందర్ అనిల్ సాయి పటేల్ సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటించనున్న జిల్లా ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం నాడు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను పరిశీలించి ఇన్చార్జిలుగా చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి మరియ తహసిల్దార్ తాడ్వాయి లకు సూచించారు. అనంతరం లింగంపేట్ మండలంలో లో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జి కి కలిగిన డామేజ్ ను గా చూపించేలా బాధ్యతలు చూసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు.లింగంపేట్ మండలం బుడిగిడా గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను పరిశీలించి పరిశీలించి ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# జనసేన అధిపతి ఆశయ సాధనకు కృషి చేద్దాం - బొంకులదివ్యలత

అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

హుకుంపేట మండలం మఠం గ్రామంలో ఆంధ్రవనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ (గిరిజన స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీ మత్స్యలింగేశ్వర విద్యార్థి నిలయంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల అనంతరం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలతకు స్వచ్ఛంద సేవా సంస్థ వారు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మొదటిగా స్వతంత్ర సమరయోధులకు జ్యోతిని వెలిగించినివాళులర్పించారు,జనసేనాని జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పర్యావరణాన్ని రక్షించడమే ప్రధాన లక్ష్యంతో మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలిని కోరారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి పవన్ కళ్యాణ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు విద్యకు ఉపయోగయపడే సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల. దివ్యలత మాట్లాడుతూ జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవ దృక్పదం గుర్తుచేస్తూ, అనాథ పిల్లలకు తన సొంత నిధులు, పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి నెల అనాధ పిల్లలకు 5000 ఇస్తూ విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూనే ఉన్నారని, అలాంటి గొప్ప మనసున్న వ్యక్తి ఆశయాలను సిద్ధాంతాలను పాటిస్తూ ఈ రోజు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు.ఇలాంటి గొప్ప కార్యక్రమం అధినేత జన్మదిన వేడుకల్లో రావడం నా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్ననన్నారు.పేదల పాలిట పెన్నిధి, పల్లె ప్రజల్లో వెలుగులు నింపుతున్న జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేస్తున్నామని ,పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి అంతకర్ణ శుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంకల్పం గొప్పదని ఆయన సంకల్పానికి చిన్నారుల చల్లని దీవెనలు, ఆ ముక్కోటి దేవుళ్ళు ఆయనకు మరింత శక్తిని కలిగించి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాంగీ మత్స్య కొండబాబు, బజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి,జనసేన క్రియాశీలక సభ్యులు, జనసేన వీర మహిళ దుర్గలత,పాంగి సత్తిబాబు, గిరిజన విద్యార్థిని విద్యార్థులు,గిరిజన స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు సంపాదనే కాకుండా సమాజ సేవలు చేయడంలో ఆర్య వైశ్యులు ముందుంటారు అనడంలో అతిశయోక్తి లేదని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుక మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అంగరంగ వైభవంగా జరిగింది ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా నాలం శ్రీనివాసరావు, కార్యదర్శిగా కాకి అనిల్ సూర్య, కోశాధికారిగా కంకటాల రాంబాబు, వాసవి ఆర్గనైజింగ్ కన్వీనర్ గా పెరుమాళ్ల వీరేశ్వర రావు, గౌరవ అధ్యక్షులుగా మట్టే వరప్రసాద్, మద్దుల సోమరాజు నాని, ముఖ్య సలహాదారులుగా మద్దుల సత్యనారాయణ లచే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి కాకుండా సమాజ అభివృద్ధిని కోరుకుంటూ సమాజ సేవ చేస్తున్న ఆర్యవైశ్యులు అభినందనీయులని అన్నారు. ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన నాలం శ్రీనివాసును కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే దుస్సాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు దాయన రామకృష్ణ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, వైఎస్ఆర్సిపి యువజన నాయకులు కంఠమణి రమేష్ పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, తెలుగుదేశం నాయకులు కొప్పాక విజయనంద జవహర్ మరపట్ల కళాధర్ చక్రవర్తి తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు కొవ్వూరు పట్టణంలోని ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం బేస్మెంట్ వేతనం చెల్లించాలి

### - బేస్మెంట్లకు 70 వేలు అందజేయాలి

రోలుగుంట నీలగిరి వార్త ప్రతినిధి

రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పెదగరువు. పిత్రి గడ్డ పదిమంది పి వి టి సి ఆదివాసి కోంద్ తెగ కుటుంబాలు 2022 లో జగనన్న కాలనీ ఇల్లు మంజూరైయ్యాయి. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణం జరుగుతుంది. గతంలో ఇల్లు బేస్మెంట్ లెవెల్ కి 70 వేల రూపాయలు ఇచ్చేవారు. ఉపాధి హామీ పథకం ద్వారా 28 రోజులు పని దినాలుగాను 8 వేల 54 రూపాయలు ఉపాధి పని వేతనం ద్వారా ఇవ్వాల్సి ఉంది.

నేడు కూటమి ప్రభుత్వం బేస్మెంట్ లెవెల్ బిల్లు 52000 మాత్రమే ఇస్తుంది. మరో 20000 సన్ సైడ్ లెవెల్ కి ఇస్తామని చెప్తున్నారు.తక్షణమే ఉపాధి వేతనాలు నుండి బిల్లులు చెల్లించాలని. గిరిజనులు మేకలు. పశువులు. అమ్ముకొని ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నారనీ. బేస్మెంట్ వెయ్యాలంటే లక్ష ఇరవై వేల రూపాయలు అవుతుందనీ. ప్రైవేట్ వ్యాపారస్తులు వడ్డీకి అప్పులు తెచ్చి ఇల్లు నిర్మాణం చేస్తున్నారు. ప్రభుత్వ మాత్రం గతంలో ఇచ్చినట్లుగా బేస్మెంట్ కి 70 వేల రూపాయలు ఇవ్వాలని. తక్షణమే ఉపాధి హామీ పథకం ద్వారా చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు. కిలో నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పెద్దపాడు బీటీ రోడ్డుకు నాణ్యత లోపం వైసీపీ మండల అధ్యక్షుడు పరశురామ్

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి

దేవుడు వరమిచ్చిన పూజరి కరుణించలేదన్న చందగా పెద్దపాడు రహదారి పరిస్థితి నెలకొంది. మండలంలోని పోతంగి పంచాయితీ పెద్దపాడు గ్రామనికి గత ఏప్రిల్ 7న పర్యాటింన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రామనికి రోడ్డు సౌకర్యర్ధం కోసం ప్రధాన మంత్రి జనమన్ గ్రామ సడక్ యోజన్ ద్వారా సుమారు రూ 1 కోటి 85 లక్షల రూపాయిలు మంజూరు చేశారు. ఈరహదారి చాపరాయి నుంచి పెద్దపాడుకు సుమారు 1.90 కిలోమిటార్లు పొడవు రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత లేకుండ నిర్మాణం చేపట్టారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి. పరశురామ్ ఆరోపించారు. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ పర్యాటించి ఆరు మాసాలు కావస్తుండటంతో పెద్దపాడు గ్రామంలో పర్యాటించిన మండల వైసీపీ కమిటీ రోడ్డు నాణ్యతను పరిశీలించారు. కనిసం మూడు అంగుళాలు తారు వెయ్యాల్సి ఉండగా ఒక్క అంగుళం తారు వేసి వదిలేశారని అన్నారు. భారీ వర్షం పడుతుండగా ఆదరాబాదరగా తారువేయడంతో రోడ్డు అంత ఎత్తు పల్లాలుగా ఉందని గ్రామస్తులు అంటున్నారని అన్నారు. రోడ్డు ఇరువైపుల మట్టి సర్ధించకుండ వదిలేయడంతో ద్విచక్ర వాహనాదారులు ఇబ్బందులు పడక తప్పదాని వారు అన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై సంబంధి ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలుగు పక్షంలో జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా వ్యాధి చేస్తామని ఆయన చెప్పారు. ఆయన వెంట మండల కార్యదర్శి హరిబారికి రామునాయుడు, పోతంగి పంచాయితీ అధ్యక్షుడు కమ్మిడి విజయదశమి ఉన్నారు.



## అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు, అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో 15 వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులు 94 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వేంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్డీఏ కూటమి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలుచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. వచ్చే పుష్కరాలకు కొవ్వూరు పట్టణాన్ని అభివృద్ధి పూర్తిగా చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 18 వ వార్డు ఆర్ఆర్ టౌన్షిప్ లో 32.50 లక్షలతో సీసీ రోడ్, సత్యవతి నగర్ లో 18 లక్షలతో సీసీ రోడ్, 6.50 లక్షలతో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు, 10 వ వార్డు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్లో 15 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణం, 14 వ వార్డు బ్రిడ్జి పేటలో 14.50 లక్షలతో అప్రోచ్ సీసీ రోడ్, హౌసింగ్ లేఔట్ నాలుగులో 7.50 లక్షలతో మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు సురపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ కొవ్వూరు మండల అధ్యక్షులు దాయన రామకృష్ణ సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు పెనుమాక జయరాజ్ కమిషనర్ గ్రంధి సందీప్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



## 22వ డివిజన్ గణపతి నవరాత్రుల్లో భాగంగా మహా అన్నదాన ప్రసాద వితరణలో పాల్గొన్న 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం 22వ డివిజన్ కొత్తవాడ కూరగాయల మార్కెట్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో బస్వరాజు కిరణ్ కమిటీ సభ్యులు కంచర్ల శివకుమార్, బాసకర్ల హరికృష్ణ, రాచర్ల భద్రయ్య, కర్రె రవి గవాస్కర్ బొల్లు సతీష్ పాపడాల రాము, రాకేష్, రాజేష్, శివ, వినయ్, సారంగపాణి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## 63 అడుగుల ఆది గణపతి మండపం వద్ద ప్రసాదం పంపిణీ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా, చోడవరం నియజకవర్గం, చోడవరంలో నెలకొల్పిన 63 అడుగుల ఆది గణపతి మండపం దగ్గర, వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వడ్డి సత్యారావు రామలక్ష్మి దంపతులు ఉదయం 10 గంటల నుండి విఘ్నేశ్వరుని దర్శించుకోవడానికి వచ్చిన వందలాది భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో చోడవరం కమ్యూనిటీ సభ్యులు సభ్యులు కొప్పాక రాజేష్, నర్ల లక్ష్మణ్, ప్రకాష్,సురేష్, హేమలత, భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి 63 అడుగుల ఆది గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు ఆచరించి అనంతరం చోడవరంలో వెలిసిన స్వయంభు విఘ్నేశ్వర స్వామి దర్శించుకున్నారు.



## ఒంటికాలిపై దళితుల నిరసన

నర్సీపట్నం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి కోడూరు దళిత రైతులు 43 రోజులుగా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద రాళ్ళ క్వారీని రద్దు చేయాలనీ నిరాహార దిక్షలు చేపట్టారు. బుధవారం కార్యాలయం ముందు ఒంటికాలిపై నుంచొని నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మాట్లాడుతూ 43 రోజులుగా దగా పడ్డ దళిత రైతులు పనులు మానేసి, పిల్ల పాపలతో, వృద్ధులు సైతం రాళ్ల క్వారీని రద్దు చేయాలనీ నిరాహార దిక్షలు చేస్తుంటే దళితులు ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు, వీళ్ళ సొమ్మును జీతాలుగా తీసుకుంటూ, పెట్టుబడి దారులకు అడుగులకు మాడుగులోత్తున్న అధికారులు నిర్లక్ష్య వైఖరి నశించాలన్నారు. కనీసం ఏమైందో ఏంటో అని వచ్చి అడిగిన వారు లేరని, ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక మరెక్కడైనా ఉన్నామా అని ప్రశ్నించారు. తక్షణమే రాళ్ళ క్వారీ ని రద్దు చేయకపోతే, ఆందోళనలు ఉదృతం చేస్తాం కానీ, నిరాహార దిక్షను విరమించమని హెచ్చరించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు మా సహనాన్ని పరీక్షిస్తున్నారన్నారని, మేము కూడా అప్పటివరకు నిరసనలు చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అప్పారావు, పెంటయ్య, లోవరాజు, చిరంజీవి, నాగభూషణం, సతీష్, గణేష్ పాల్గొన్నారు.




## యూరియా కొరత తీర్చడంలో విఫలం లోకేశ్ తీరుపై మండిపడ్డ అంబటి

గుంటూరు,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి

యూరియా కొరతపై మాజీ మంత్రి అంబంటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేష్ ఒక ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని తయారు చేశాడని ఆయన ఆరోపించారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విజయమ్మను జగన్ అవమానించారంటూ విషప్రచారం చేయించారు. జగన్ వ్యక్తిత్వ హననానికి లోకేష్ పాల్పడుతున్నాడని విమర్శించారు. లోకేష్ కు సొంత దమ్ము లేకపోయినా.. ముఖ్య మంత్రి కొడుకు కాబట్టి రాజకీయం చేస్తున్నాడు. జగన్ సొంత పార్టీ పెట్టి రాజకీయం చేస్తున్నారు. చంద్రబాబును కలవాలంటే లోకేష్ అపాయింట్మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.లోకేష్ శని, ఆదివారాలు ఎక్కడికి వెళ్తున్నాడో త్వరలో చెప్తానన్నారు. లోకేష్ సంస్కార హీనుడని.. జూనియర్ ఎన్టీఆర్ తల్లిని తిట్టించాడన్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు భవిష్యత్తులో తనకు పోటీ వస్తాడని లోకేష్ భయపడుతున్నాడు. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కొరతే లేదంటు-న్నారు. గ్రామాల్లో కొచ్చి చూస్తే యూరియా లేక రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారు వాస్తవాలు తెలుస్తాయన్నారు.జగన్ పిలుపుమేరకు ఈనెల తొమ్మిదిన రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయాల ముందు యూరియా కొరతపై నిరసన తెలుపుతామన్నారు అంబంటి.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన ఎంపీపీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు పట్టణంలో ఉన్న ఐసిడిసి, మండల మహిళా సమాఖ్య కార్యాలయాలను ఎంపీపీ కాకర్లనారాయణ బుధవారం పరిశీలించారు. ఐసిడిసి సిపిటిఓ కే నాగలక్ష్మి వెలుగు ఎంపిఎం కె బి విజయనిర్మల వారి కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీపీ కాకర్ల నారాయణకు తెలియజేయగా ఆయన బుధవారం పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైనేజ్, వాటర్, బాత్రూమ్స్, పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని పలు సమస్యలు ఉన్నాయని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు విషయం తెలియజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి ఐసిడిసి మండల మహిళా సమైక్య కార్యాలయాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.



# పోర్లు దండాలు తో వినూత్న రీతిలో నిరసన

**బుచ్చయ్యపేట/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

తాచేరు వద్దాది బ్రిడ్జిలను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలని సిపిఎం పార్టీ అద్వర్యంలో బుధవారం పోర్లు దండాలతో వినూత్న రీతిలో నిర్సన తెలిపారు,అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి వి శ్రీను వాసురావు రైతు సంఘం ప్రతినిధులు యస్వీ నాయుడు నాగిరెడ్డి సత్యనారాయణ మాట్లాడారు విజయ రామరాజు పేట వద్ద దాచేరు నదిపై ఉండే వంతెన కాజువే కొట్టుకు పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు,నలపై రోజులు నుండి ప్రయాణికులకు బస్సు ప్రయాణం సాగక వాహన దార్లు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పాలకులు కనీసం పట్టించు కోక పోవడం దుర్మార్గమని తెలిపారు ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు వెంటనే ఈబ్రిడ్జి నిర్మాణం చేసి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు వంటి ముఖ్యమైన మూడు జిల్లాలకు ప్రధాన రోడ్డుగా ఉన్న ఈవంతెన శిథిలా వస్థలో చేరినప్పటి నుంచి దీనిని పునరనిర్మాణం చేయాలని కోరిన ప్రభుత్వం పట్టించు కోలేదని ఇటీవల కురిసిన వరదలతో వర్షాలతో తాత్కాలికంగా వేసిన కాజువే కూడా కొట్టుకు పోయి ఇటు మాడుగుల నర్సీపట్నం అనకాపల్లి చోడవరం వెళ్లే బస్సులు ఇతర వాహనాలు రాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని వారు తెలియ జేశారు పూర్తిగా రవాణా స్తంభించు కోవడంతో రోజువారి పనులు చేసుకునే ఉద్యోగులు కార్మికులు రైతులు కూలీలు విద్యార్థులు ముసలి వారు సైతం అటు చీడికాడ వైపు మరొక మరో వైపు గౌరిపట్నం వైపు సుధీరంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు దీని వలన ట్రాపిక్ సమస్య తీవ్ర ఉంటుందని తెలిపారు సకాలంలో ప్రయాణం సాగక పోవడంతో పాటు ఆర్థిక భారం కూడా పెరిగిందని అన్నారు ఇక్కడ ప్రజా ప్రతినిధులకు కనీసంగా బ్రిడ్జి నిర్మాణాలు గానీ కాజువే నిర్మాణాలు గానీ రోడ్డు వేసే



పరిస్థితి కూడా లేక పోవడం సిగ్గుచేటు అని అన్నారు దీనిపై చోడవరంలో లాయార్లు కూడా కోర్టులో కేసు వేసారని తెలిపారు కోర్టు సైతం ప్రభుత్వానికి అదికారులకు చివాట్లు పెట్టడం జరిందన్నారు అయిన ప్రభుత్వానికి సిగ్గు రాలెదన్నారు రాష్ట్రంలో అత్యంత అద్వాన స్థితిలో ఈప్రాంతంలో రోడ్లు బ్రిడ్జిలు తయారు అయ్యాయని పేర్కొన్నారు ఈ రోడ్లులో ఉండే బ్రిడ్జిలు కూలిపోతున్న కనీసం పట్టించు కోవక పోవడం అన్యాయం అన్నారు దీంతోపాటు ఇటు వద్దాది వంతెన సైతం కూలిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోలేదు అన్నారు. అనకాపల్లి వైపు వెళ్లే అనేక బ్రిడ్జిలు శిధిలావస్థలో ఉన్నాయని గోవాడ శారదా నదిపై బ్రిడ్జి కూడా ప్రమాద స్థాయిలో ఉందన్న అన్నారు బి యన్ రోడ్లో బతుకులు మయంగా మారి ప్రజలు ప్రయాణం చేయలేని స్థాయిలో ఉన్నాయన్నారు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని శిధిలావస్థలో ఉన్న కలవర్టులు, కాజువెలను రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేసారు ఈ కార్యక్రమంలోస్తానిక ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ గుప్తా జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ

**మార్కాపురం నీలగిరి వార్త. ప్రతినిధి సెప్టెంబర్ 3**

మార్కాపురం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కవలకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి వారోత్సవములలో భాగముగా వాసవి విజన్ క్లబ్, మార్కాపురం వారు 3వ రోజు వాసవి అమ్మవారి శాలకు వాటర్ డబ్బును అందజేశారు అనంతరం రాయవరం.గ్రామము.నందు.వృద్ధురాలు,పేదరాలు ఒంటరి జీవితం అనుభవించుచున్న అచ్యుత అనసూయమ్మ కు మన విజన్ క్లబ్ తరపున సెక్రటరి మోటపోతుల కిషోర్ కుమార్ నిత్యావసర సరుకులు అందజేయటం జరిగినది,ఈ కార్యక్రమములో సెక్రటరి:మోటపోతుల కిషోర్ కుమార్, గవర్నర్: గంగిశెట్టి కిరణ్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ క్లబ్బు వ్యవస్థాపకులు ఏలూరు వెంకటేశ్వర్లు, రాయవరం గ్రామ ప్రముఖులు పాల్గొనడం జరిగినది.



# మట్టి గణపతి ని దర్శించిన తెదేపా నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని అచ్చయమ్మ కాలనీ నాలుగో వీధి నందు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాన్ని కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి పొట్రు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎనమదల సుబ్రహ్మణ్యం లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడుకోగలమని అన్నారు. వినాయక మండపాలలో మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు



# మహాగణపతికి మహా నైవేద్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు 108 పిండి వంటలతో వినాయకుడికి మహా నైవేద్యం కొవ్వూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటైన చవితి పందిర్లలో వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. కొవ్వూరు పట్టణం మెరకవీధి రౌండ్ రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి పందిట్లో సుమారు 23 అడుగుల వినాయక విగ్రహం ఆకట్టుకుంటుంది. స్వామి తలపైన ఏర్పాటు చేసిన దేవతలు, రాక్షసులు చేస్తున్న క్షీర సాగర మధనం భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. 108 రకాల పిండి వంటలతో స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించారు. అదే విధంగా స్వామివారికి మహా గరిక పూజ నిర్వహించారు. యూత్ సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించి సయ్యద్ జావీద్ అన్వర్

## ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మార్కాపురం

**మార్కాపురం నీలగిరి వార్త. ప్రతినిధి సెప్టెంబర్ 3**

బీహార్ రాష్ట్రము లో ఓట్ చోరీ కార్యక్రమం లో భాగంగా ఓ సభలో రాహుల్ గాంధీ,ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని అవమానించారంటూ బిజెపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ బుధవారం న ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు..ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ మహిళలు,మాతృ మూర్తుల పట్ల చాలా గౌరవంగా ప్రవర్తిస్తారని తెలిపారు..ఓటమిభయంతోనే బిజెపి నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఇటువంటి దుష్ప్రచారం



చేస్తున్నారని ఎద్దేవా చేశారు.. గతంలో రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీ పై బిజెపి నాయకులు బహిరంగంగానే వ్యక్తిగతంగా దూషించారని గుర్తు చేశారు..ఎవరో అన్న మాటలను రాహుల్ గాంధీకి ఆపాదించడం బిజెపి చేస్తున్న నీచ రాజకీయాలకు నిదర్శనం అని తెలిపారు..రాజకీయం గా రాహుల్ గాంధీని ఎదుర్కొనలేకనే!ఇలా టార్గెట్ చేస్తున్నారన్నారు..దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు,రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న వ్యక్తి యొక్క చిత్రపటాన్ని కాళ్లతో తన్నుతూ నిప్పు పెట్టి దగ్ధం చేయడం సమంజసం కాదన్నారు.. బిజెపి నాయకులు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన బీహార్లో కాంగ్రెస్ కూటమి గెలుపును ఎవరు ఆపలేరని తెలిపారు.. రాహుల్ గాంధీని,ఇండియా కూటమి నాయకులను విమర్శించడం మానేసి అధికారం లో ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులు అభివృద్ధి,సంక్షేమంపై దృష్టి సారించాలని సయ్యద్ జావీద్ అన్వర్ సూచించారు....

# 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి

**హైదరాబాద్,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు- తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు- చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు . నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు- చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటు-ందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ- పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# ప్రమాదవసత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణం కోటవీధిలో నివాసం ఉంటున్న జొన్నాడ శ్రీనివాసరావు (55) మంగళవారం గండి కాలనీ సమీపంలో ఉన్న పాత చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్ళాడు. బుధవారం ఉదయం చెరువులో శవమై తేలాడు. మృతుడు లైటింగ్ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టంకు తరలించారు. మృతుడికి నలుగురు అక్క, చెల్లెల్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



# కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన పొట్టి సుబ్బారావు

**మార్కాపురం నీలగిరి వార్త. ప్రతినిధి ఆగస్టు 3**

మార్కాపురం పొట్టి శ్రీరాములు వంశస్థుడు పొట్టి సుబ్బారావు మాట్లాడుతూ. ఉమ్మడి. మద్రాసు. నుంచి.తెలు గువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగువారి కోసం రాష్ట్ర ఏర్పడడానికి అసువులు.బాపిన శ్రీ పొట్టి శ్రీరాములు .కి నూతన ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతి లో కూటమి ప్రభుత్వం 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయుటకు ఆరు పాయింట్ ఐదు ఎకరాల విస్తీర్ణంలో కాస్య విగ్రహం ఏర్పాటుచేసి పార్కులు నందనవనం చేయటానికి ప్రభుత్వ అంగీకరించి నందుకు వారు చేసిన త్యాగ ఫలానికి ఇప్పటికి



ప్రభుత్వం గుర్తించినందుకు మా పొట్టి వారి అందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు. తెలియపరుస్తున్నాను అలాగే పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వారి ఇంటిలో ఎక్కడైతే ఆమరణ నిరాహార దీక్ష చేశారు అప్పటి వాడినవస్తువులతో మ్యూజియం.ఏర్పాటు చేయాలని మేము కోరుకుంటున్నాం కూటమిప్రభుత్వానికి మరొకసారి ఆంధ్రప్రదేశ్లో ఉన్న మా పొట్టి వారి వంశస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.తెలియపరుస్తున్నామని పొట్టి వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హిందువులకు ఊరట

## - పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్3నీలగిరి వార్త ప్రతినిధి**

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు- కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటు-ంది. చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది.